

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,

గురువారం 21, మే 2026 16 పేజీలు




- నేటి నుండి 12రోజుల పాటు వైభవంగా అంత్య పుష్కరాలు
- ఆధ్యాత్మిక శోభను సంతరించనున్న కాళేశ్వరం...
- భారీ బందోబస్త్ చర్యలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం...
- తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుండి రాక...



కంచి స్వామీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ తొలి పుష్కర స్నానం...

# సరస్వతి నమస్తుభ్యం...

మహాదేవపూర్, ప్రభాతవార్త నేటి నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. పుష్కర స్నానాలు నేటి నుండి 12 రోజుల పాటు జూన్ 1 వరకు 12 రోజులు జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది.

2లో



2లో

## విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించిన అధికారులు

అన్యాక్రాంత చర్యలపై కఠిన హెచ్చరిక

**హన్మకొండ బ్యూరో: 20 మే ప్రభాత వార్త.** కాజీపేట్ మండలం శాయంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నెం. 23లో ఉన్న విలువైన ప్రభుత్వ బంచరాయి భూమిని అధికారులు సమన్వయంతో పరిరక్షించినట్లు కాజీపేట తహశీల్దార్ రాజు నేడోక ప్రకటనలో తెలిపారు.సదరు భూమిలో గతంలో అక్రమ మైనింగ్ నిర్వహించబడటంతో భారీ గుంతలు ఏర్పడి భూమి నిరుపయోగ స్థితికి చేరుకుంది. అనంతరం భద్రకాళి చెరువు పూడిక మట్టిని వినియోగించి ఆ గుంతలను పూడ్చి, ప్రజాప్రయోజనార్థం ఉపయోగపడే విధంగా భూమిని అభివృద్ధి చేయడం జరిగినది.అయితే, కొంతమంది వ్యక్తులు సంబంధిత అధికారుల నుండి ఎటువంటి ముందస్తు అనుమతులు పొందకుండా దేవాలయం పేరుతో ఆ విలువైన ప్రభుత్వ భూమిని చట్టవిరుద్ధంగా ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు గుర్తించబడింది.



## భద్రకాలి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..

మొక్కులు చెల్లించుకున్న మంత్రి కొండా సురేఖ..

ప్రత్యేక పూజలు నిర్వహించిన కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ

**వరంగల్ మే 20 ప్రభాతువార్త** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ అమ్మవారిని బుధవారం పుర ప్రముఖులు దర్శించు కున్నారు. తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామా త్యులు శ్రీమతి కొండా సురేఖ ధర్శించి మొక్కులు చెల్లించుకోగా అనంతరం కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహా స్వామి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను ఈఓ శ్రీమతి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఆలయ చైర్మన్ డా బి. శివసుబ్రహ్మణ్యం పూర్ణకుంభం మంగళ వాద్యాలతో ఘనస్వాగతం పలికారు.

## కాకతీయుల నాటి కాలువను పూడ్చివేసిన భూ భకాసురులు



2లో



## రోడ్డు ప్రమాదం ముగ్గురిని కాటేసింది..

2లో

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బైక్.. అక్కడిక్కడే ముగ్గురు మృతి

**మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతిచెందిన విషాదకర సంఘటన మంగళవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన అల్లి సంపత్(25), లింగమల్ల సతీష్(28), పొట్టకర్ల వంశీ(22) ద్విచక్ర వాహనంపై వరంగల్ వెళ్తున్నారు. ఈ క్రమంలో తొర్రూరు మండలం వెలికట్ట శివారులో ధాన్యం లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి బలంగా ఢికొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను తరలించారు.

### విలువైన ప్రభుత్వ భూమిని
# పరిరక్షించిన అధికారులు

### అన్యాక్రాంత చర్యలపై కఠిన హెచ్చరిక

**హన్మకొండ బ్యూరో: 20 మే ప్రభాత వార్త.** కాజీపేట్ మండలం శాయంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నెం. 23లో ఉన్న విలువైన ప్రభుత్వ బంచరాయి భూమిని అధికారులు సమన్వయంతో పరిరక్షించినట్లు కాజిపేట తహశీల్దార్ రాజు నేడోక ప్రకటనలో తెలిపారు. సదరు భూమిలో గతంలో అక్రమ మైనింగ్ నిర్వహించబడటంతో భారీ గుంతలు ఏర్పడి భూమి నిరుపయోగ స్థితికి చేరుకుంది. అనంతరం భద్రకాళి చెరువు పూడిక మట్టిని వినియోగించి ఆ గుంతలను పూడ్చి, ప్రజాప్రయోజనార్థం ఉపయోగపడే విధంగా భూమిని అభివృద్ధి చేయడం జరిగినది. అయితే, కొంతమంది వ్యక్తులు సంబంధిత అధికారుల నుండి ఎటువంటి ముందస్తు అనుమతులు పొందకుండా దేవాలయం పేరుతో ఆ విలువైన ప్రభుత్వ భూమిని చట్టవిరుద్ధంగా ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు గుర్తించబడింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ, జి.డబ్ల్యూ.ఎం.సి డీఆర్ఎఫ్ బృందం, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు పరస్పర సమన్వయం



తో తక్షణ చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా రక్షించారు. అధికారుల అప్రమత్తతతో ప్రజా ఆస్తి పరిరక్షించబడినది. అదే విధంగా, సంబంధిత వ్యక్తులు ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జాకు యత్నించడమే కాకుండా, అక్కడ వివాదాస్పద పరిస్థితులు సృష్టించి ప్రజలకు అసౌకర్యం కలిగించిన నేపథ్యంలో, వారి పై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 19వ తేదీన కేసు నమోదు చేయబడినది. కావున, ఇకముందు ఎవరైనా ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, అన్యాక్రాంత చర్యలు లేదా చట్టవిరుద్ధ నిర్మాణాలకు పాల్పడినచో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తహశీల్దార్ హెచ్చరించారు.



# సరస్వతి నమస్తుభ్యం...

### నేటి నుండి 12రోజుల పాటు వైభవంగా అంత్య పుష్కరాల నిర్వహణ...
### ఆధ్యాత్మిక శోభను సంతరించనున్న కాళేశ్వరం...
### భారీ బందోబస్త్ చర్యలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం...
### తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి భక్తుల రాక....
### కంచి స్వామీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ తొలి పుష్కర స్నానం...

**మహాదేవపూర్, మే 20,** ప్రభుతావార్త నేటి నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. పుష్కర స్నానాలు నేటి నుండి 12 రోజుల పాటు జూన్ 1 వరకు 12 రోజులు జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద క్వయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 30.63 కోట్ల నిధులను కేటాయించింది. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పుష్కర స్నానం చేయనున్నారు. 21 వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాలు నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు.

### రూ. 1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు...

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 మరుగుదొడ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.

### 300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు ఏర్పాటు...

కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను వైద్యులు, వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని 300 మందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు అందుబాటులో ఉంచనున్నారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు.

### 245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ కై ప్రత్యేక ఏర్పాట్లు...

ఈ సారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, దేవాలయం తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కర ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

### 100 మంది గజ ఈతగాళ్ల నియామకం...

పుష్కర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా 50 మంది గజ ఈతగాళ్లను నియమించారు. వీటితోపాటు సేఫ్టీ బోట్స్, లైఫ్ రింగ్స్, ఎస్.డి.ఆర్.ఎఫ్ టీంలను నియమించారు. పుష్కర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు ఈఓ కార్యాలయంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



### భద్రకాలి అమ్మవారిని
# దర్శించుకున్న ప్రముఖులు..

### మొక్కులు చెల్లించుకున్న మంత్రి కొండా సురేఖ..
### ప్రత్యేక పూజలు నిర్వహించిన కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ

**వరంగల్ మే 20** ప్రభాతువార్త వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ అమ్మవారిని బుధవారం పుర ప్రముఖులు దర్శించు కున్నారు. తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ ధర్శించి మొక్కులు చెల్లించుకోగా అనంతరం కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహా స్వామి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను ఈఓ శ్రీమతి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఆలయ చైర్మన్ డా బి. శివసుబ్రహ్మణ్యం పూర్ణకుంభం మంగళ వాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ఆలయ ప్రధానర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ మహా మండపంలో భక్తులను ఉద్దేశ్శించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. అనంతరం భక్తులకు స్వామివారు ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శ్రీయుతులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి. నార్ల సుగుణ, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు పాలడుగుట ఆంజనే యులు, అనంతుల శ్రీనివాస్, తొగరు క్రాంతి, సిరివోలు శ్రీధర్ రావు మూగా శ్రీనివాసరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయుల నాటి కాలువను పూడ్చివేసిన భూ భకాసురులు

### -ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
### -కాకతీయుల నాటి ప్రభుత్వ కాలువను కాపాడాలి
### -19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం అయిన నాటి నుండి రోజురోజుకు భూ బకాసురులు ప్రభుత్వ భూములనే కాకుండా వ్యవసాయ భూమికి నీటిని అందించే మత్తడి కాలువను కూడా ఆక్రమించుకోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. దీంతో మున్సిపాలిటి 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు, సంబందిత శాఖల అధికారులకు సైతం ఇటీవల పిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ మాట్లాడుతూ ప్రధాన రహదారికి ప్రక్కనే కాకతీయుల నాటి బంధం చెరువు కాలువ ఉండడంతో అట్టి కాలువపై భూ భకాసురులు కన్నేసి కోట్లలో విలువ చేసే భూమిని ఆక్రమించుకోవాలని ప్రభుత్వానికి చెందిన కాకతీయుల నాటి కాలువను సైతం పూడ్చివేశారని తెలిపారు. కాలువ ప్రక్కనే ఉన్న స్థలంలో వెంచర్ చేయడంతో కాలువ అడ్డుగా ఉండగా దాన్ని ముసివేస్తే తమ వెంచర్‌కు ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉంటుందని తద్వారా కోట్లలో సొమ్ము చేసుకోవచ్చనే దురుద్దేశ్యంతో అట్టి కాలువను పూడ్చివేశారని ఆరోపించారు. కాలువును పూడ్చే క్రమంలో సంబందిత శాఖల అధికారులు నిమ్మకునీ రెత్తనట్లు వ్యవహరించడం పట్ల అనుమానాలకు తావిస్తుందన్నారు. బంధంచెరువు కట్టకు 100మీటర్ల దూరంలో వెంచర్‌లు వేసుకోవాలనే నిబందనలు ఉండగా వాటిని తుంగలో తొక్కి కట్టకు ఆనుకొని వెంచర్ కోసం స్థలాన్ని చదును చేశారని ఆరోపించారు. సంబందిత శాఖల అధికారులతో భూ భకాసురులు లోపాయికార ఒప్పందాలతోనే ఇదంతా జరుగుతుందని ఆమె ఆరోపించారు. సదరు కాలువను పూడ్చివేయడంతో అధిక వర్షాలు వచ్చిన సమయంలో నీరు బయటకు వెళ్లడానికి దారి లేక రోడ్డుపైకి వచ్చి పక్కన ఉన్న ఇండ్లలోకి వెళ్లడంతో వరద దాటికి రోడ్డు సైతం నీటిలో కొట్టుకపోతుందని తద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత యెడాది వచ్చిన భారీ వర్షాలకు ఇండ్లలో నీరు నిలిచి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఇట్టి వెంచర్‌కు లే ఔఅవుట్ పర్మిషన్ కోసం ధరఖాస్తు చేసుకున్నారని సమాచారం రావడంతో సంబందిత అధికారులను అడుగగా మేము అట్టి వెంచర్‌కు లేఔఅవుట్ అప్రూవల్ కొరకు జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇట్టి వెంచర్‌పై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి కాకతీయుల నాటి కాలువను రక్షించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదం ముగ్గురిని కాటేసింది

### -ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బైక్.. అక్కడిక్కడే ముగ్గురు మృతి

**మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతిచెందిన విషాదకర సంఘటన మంగళవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన అల్లి సంపత్(25), లింగమల్ల సతీష్(28), పొట్టకర్ల వంశీ(22) ద్విచక్ర వాహనంపై వరంగల్ వెళ్తున్నారు. ఈ క్రమంలో తొర్రూరు మండలం వెలికట్ల శివారులో ధాన్యం లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను తరలించారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు రోడ్డుప్రమాదంలో మరణించడంతో ఆ గ్రామంలో



విషాదచాయలు అలుముకున్నాయి.




# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**మహాముత్తారంలో వడ్ల కల్లాలను**

**పరిశీలించిన పార్టీ నాయకులు**

**స్పందించకుంటే రాస్తారోకోలు,**

**ధర్నాలు చేస్తామని హెచ్చరిక**

మహాముత్తారం, మే 20, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంతో పాటు వజీనపల్లి, కోణంపేట, యామాన్ పల్లి గ్రామాల్లోని వడ్ల కల్లాలను బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు సెంటర్లలో రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుంచి వెంటనే వడ్ల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకపోతే మండల వ్యాప్తంగా భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. స్థానిక మంత్రి తక్షణమే స్పందించి, ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే వడ్లను కాంటా వేసి మిల్లులకు తరలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అజ్మీర ధరమ్ సింగ్, పోలరం సర్పంచ్ అంబాల రాజబాబు, మహాముత్తారం మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, గంట కొండల్ రెడ్డి, జంగిడి శ్రీనివాస్, గోసిక అరుణ, వేణుగోపాల్ రెడ్డి, కమ్మరి రమేష్, కొయ్యల రమేష్, కాసగోని శంకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ధర్నా..!

**లారీల కొరతతో కల్లాల్లోనే మురుగుతున్న ధాన్యం...**

**కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్...**

**తహాశీల్దార్ హామీతో ముగిసిన రెండు గంటల రాస్తారోకో...**

మహాముత్తారం, మే 20, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. గత వారం రోజులుగా తాము పండించిన వరి ధాన్యం కల్లాల్లోనే నిలువ ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం రవాణాకు సంబంధించిన టెండరు దారుడు లారీలను సకాలంలో ఏర్పాటు చేయకుండా తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కుల సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్ ఈ సందర్భంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై తక్షణమే స్పందించి, ధాన్యం తరలింపునకు అవసరమైన లారీలను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లారీలను వెంటనే పంపాలంటూ రైతులు రోడ్డుపై నినాదాలు చేస్తూ దాదాపు రెండు గంటల పాటు ధర్నాను కొనసాగించారు. దీనివల్ల స్థానికంగా కాసేపు ఉద్రిక్తత, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న మహాముత్తారం తహాశీల్దార్ దండు శ్రీనివాస్ చరవాణి ద్వారా రైతులతో మాట్లాడారు. సాయంత్రం లోపు ధాన్యం తరలింపునకు లారీలను పంపిస్తామని ఆయన గట్టి హామీ ఇవ్వడంతో రైతులు తమ ధర్నాను విరమించారు. నిరసన కార్యక్రమంలో స్థానిక రైతులు ఠాకూర్ లక్ష్మణ్, వెంకట్రాజం, బానోత్ దేవుసింగ్, ఠాకూర్ రవి, మొగిలి రమేష్, సురెడ్డి నర్సింహా రెడ్డి, శ్రీధర్, సింగన వేణి తిరుపతి, లావుడ్యా రమేష్‌లతో పాటు లబ్ధిదారులైన రైతులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో హెరిటేజ్ వాక్ 99రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం

గణపురం, మే 20, ప్రభాత వార్త,

ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యువజన క్రీడల శాఖ, జిల్లా పురావస్తు శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా హెరిటేజ్ వాక్ బుధవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో గణపురం ప్రధాన రహదారి నుండి కోటగుళ్ల దేవాలయం వరకు హెరిటేజ్ వాక్ జరిగింది. ఈ కార్యక్రమంలో గణపురం ఉప సర్పంచ్ కృష్ణ, జిల్లా పురావస్తు శాఖ డైరెక్టర్ బుజ్జీ, సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్, జిల్లా యువజన క్రీడల శాఖ సిబ్బంది ఎం శివసాగర్, కోటగుళ్ళు ఆర్కియాలజీ సెక్యూరిటీ గార్డు నల్లగొండ రాజు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## పుష్కర భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు

**అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా మినరల్ వాటర్ పంపిణీ**

**సద్వినియోగం చేసుకోవాలన్న ఏఎంసీ**

**చైర్‌పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య**

కాటారం, మే 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నేటి నుండి ప్రతిష్టాత్మక సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నస్తురుపల్లి గ్రామపంచాయతీ సమీపంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని చైర్‌పర్సన్ పంతకాని తీర్మాల సమ్మయ్య గురువారం నేడు ఉదయం ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయంలో సరస్వతి అంత్య పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ పుష్కర సమయంలో నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తే పాప పరిహారం కలుగుతుందని, పితృదేవతల ఆశీర్వాదంతో పాటు విద్య, జ్ఞానం, ఐశ్వర్యం సిద్ధిస్తాయని భక్తుల బలమైన విశ్వాసమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున, సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ కమిటీ తరఫున ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలు ముగిసే వరకు ప్రతిరోజు భక్తులకు చల్లని మినరల్ వాటర్ ఉచితంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పుష్కర యాత్రను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు.

## వడదెబ్బతో మహిళ మృతి

మల్హార్ రావు, మే 20, ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గొట్టం ఉమ అనే మహిళ వడదెబ్బ తగిలి మృతి చెందిన సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపాయి. మృతురాలి భర్త లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం ఎండ దెబ్బ తగిలి తీవ్ర అస్వస్థతకు గురైన ఉమా ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ముగ్గురు కొడుకులు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమని ప్రభుత్వం, దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని తండ్రి లక్ష్మయ్య వేడుకున్నారు.





## పుష్కర భక్తులకు ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అవసరమైన సమాచారం, అత్యవసర సేవలు అందించేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కంట్రోల్ రూమ్‌కు 9030632608 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. భక్తులు ఏవైనా సమస్యలు, సూచనలు లేదా సహాయం అవసరమైతే వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులు సహకరించి, అధికారులు సూచించిన మార్గదర్శకాలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

**రహదారిపై రైతుల బైఠాయింపు**

కాటారం, మే 20, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ బుధవారం వరంగల్ జిల్లా పరిధిలోని కాటారం మంథని ప్రధాన రహదారిపై రైతులు భారీ ఆందోళన చేపట్టారు. గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన రైతులు ధన్వాడ వద్ద రహదారిపై ధాన్యం బస్తాలతో బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... గుమ్మల్లపల్లి పరిసర ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా ప్రక్రియ ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు (తూకాలు) సకాలంలో పూర్తి కావడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడానికి లారీలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ధ్వజమెత్తారు. ఆకాశం మబ్బు పట్టి ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, ఒకవేళ వర్షం కురిస్తే తాము కష్టపడి పండించిన ధాన్యం తడిసి ముద్దవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి దిగ్బంధం విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన రైతులతో మాట్లాడి ఆందోళన విరమించాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే రైతులు పోలీసుల మాటలను వినడానికి నిరాకరించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇక్కడికి వచ్చి తమకు న్యాయం జరిగేలా చూడాలని, లారీల కొరతను తక్షణమే తీర్చాలని పట్టుబట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్సై శ్రీనివాస్ వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ పీఏ (పర్సనల్ అసిస్టెంట్)తో ఫోన్లో మాట్లాడారు. ధాన్యం తరలింపునకు తక్షణ మే లారీలను ఏర్పాటు చేస్తామని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని కలెక్టర్ పీఏ ఎస్సై సమక్షంలో రైతులకు ఫోన్ ద్వారా హామీ ఇచ్చారు. అధికారుల నుంచి స్పష్టమైన భరోసా లభించడంతో రైతులు దాదాపు గంటన్నర తర్వాత తమ ఆందోళనను విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను నివారించారు.

# హంతకుడి పాపం పండిన వేళ

**-దంపతుల హత్య కేసులో వరంగల్ కోర్టు సంచలన తీర్పు**
**-ప్రేమోన్మాదికి ఉరిశిక్ష ఖరారు**
**-నాడు సంచలనం రేపిన ఘటన**
**-ఉరిశిక్ష అమలైన రోజునే నిజమైన సంతోషమంటున్న తండావాసులు, బంధువులు**

చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త

అభం శుభం తెలియని గిరిజన దంపతులను అత్యంత దారుణంగా హతమార్చిన నింధితుడికి కోర్టు ఉరిశిక్ష విదిస్తూ వరంగల్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామంలో గిరిజన దంపతుల జంట హత్యల నిందితుడు, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు అలియాస్ (బన్ని)ని కోర్టు దోషిగా తేల్చింది. 2024 జులై 11న పదహారుచింతల్‌తండాలో బానోతు సుగుణ, బానోతు శ్రీనివాస్ దంపతులు దారుణ హత్యకు గురికాగా వారి కూతురు దీపిక, కుమారుడు మధన్‌లాల్‌లు తీవ్ర గాయాలై ప్రాణాలతో బయటపడ్డారు. ఇందులో నేరస్తుడైనా నాగరాజుపై పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదై బిఎన్ఎస్ సెక్షన్ 103(1) క్రింద నేరం రుజువు కాగా 238(2) ప్రకారం ఉరిశిక్ష అమలు చేస్తూ రూ.5వేలు జరిమానా విధిస్తూ వరంగల్ అదనపు న్యాయమూర్తి జె.మైత్రేయి తీర్పు వెల్లడించారు. అలాగే ఇట్టి కేసులో నెక్కొండ స్పెషల్ బ్రాంచి సీఐ చంద్రమోహన్, నెక్కొండ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డిలు ఇట్టి కేసు విచారణలో పాల్గొన్నారు.

-నాడు సంచలనం రేపిన ఘటన....

కాగా హత్యకు గురైన దంపతుల కూతురు దీపికను ప్రేమించానంటూ ఆమెపై నాగరాజు, వేదింపులకు గురిచేశాడు. ఈ క్రమంలోనే యువతి తనకు ఎక్కడ దక్కదేమోనని కక్షకట్టి వారిని హతమార్చేందుకునే పూనుకున్నారు. ఇందులో భాగంగా జులై 11న అర్ధరాత్రి గుండెంగ సమీపంలోని పదహారుచింతల్‌తండా గ్రామానికి చేతిలో ఉన్న కత్తి ఆయుదాలతో చేరుకున్నారు. ఇంటిముందు పడుకున్న దంపతులను అత్యంత దారుణంగా హతమార్చాడు. అదే క్రమంలో అడ్డువచ్చిన కొడుకు, కూతుర్లపై సైతం దాడికి






పాల్పడ్డాడు. ఈ ఘటనలో తల్లిదండ్రులు కోల్పోగా కూతురు, కుమారుడు గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన నాడు పెను సంచలనాన్ని రేకెత్తించింది. కాగా ఈ తీర్పు వెలువడటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నప్పటికి నింధితుడికి ఉరిశిక్ష అమలు జరిగిన రోజే తమకు నిజమైన సంతోషమని బాధితుడి కుటుంబం తండావాసులు, బంధువులు పేర్కొంటున్నారు. ఈఘటన జరిగి సుమారు రెండు సంవత్సరాలకు తీర్పు రావడాన్ని వారు స్వాగతిస్తున్నారు. ఈ తీర్పు ఇలాంటి ప్రేమోన్మాదులకు, పోకిరిలకు గుణపాఠం హెచ్చరిక కావాలన్నారు. కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉరిశిక్ష త్వరగా అమలు జరిగేలా చూడాలని వారు వేడుకుంటున్నారు.

## కొనుగోలు - రవాణాలో మరింత వేగం పెంచాలి



లింగాలఘణపురం, మే 20 ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలులో మరింత వేగంపెరగాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు.బుధవారం లింగాలఘణపూర్ మండలం జీడికల్ గ్రామంలో ఉన్న ఐకేపీధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియని నిశితంగా పరిశీలించారు.ఈసందర్భంగా ఇప్పటి వరకు కేంద్రంలో జరిగిన కొనుగోలు వివరాలు, రిజిస్టర్ నిర్వహణ, ట్యాబ్ఎంట్రీ, లోడింగ్, అన్‌లోడింగ్ ఎలా అవుతుందని కలెక్టర్ ఆరాతీశారు. అనంతరం కలెక్టర్ కేంద్రనిర్వాహకులకు పలుఆదేశాలు, సూచనలను ఇచ్చారు. ప్రతీబస్తా 41కేజీలు మాత్రమే ఉండాలని, ఎక్కువతూకం వేయకూడదని, కాంట ప్రక్రియ త్వరగా కావాలని, సరిపడా హమాలీలను పెట్టుకొని కొనుగోలు అయిన ధాన్యంత్వరగా మిల్లులకు తరలించాలన్నారు.ట్రక్‌తో కేంద్రానికి సంబందించిన ఎవరోఒకరు తప్పకుండ వెళ్లి ఆన్ లోడింగ్ త్వరగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు చేస్తే రైతులఖాతాలో నగదుజమ ఆలస్యం కాదన్నారు.

## దుర్గమ్మ పండుగకు హాజరైన ఎమ్మెల్యే

రఘునాథపల్లి, మే 20 ప్రభాతవార్త :



మండలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ పండుగకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. దుర్గమ్మతల్లి ఆశీర్వాదలు మండలగూడెం గ్రామ ప్రజలందరిపై నిండుగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మంచిమనసుతో దుర్గమ్మతల్లిని కొలిస్తే ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. దుర్గమ్మ దీవెనలతో గ్రామప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, సర్పంచ్ రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాలజగదీష్ చందర్‌రెడ్డి, స్థానికనాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి గిరిప్రదక్షిణ





బచ్చన్నపేట, మే 20 ప్రభాతవార్త :

ప్రసిద్ధ శైవక్షేత్రమైన కొడవటూరు శ్రీ స్వయంభూ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో"అధిక జ్యేష్ఠ శుద్ధచవితి సందర్భంగా నిర్వహించిన గిరిప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. గిరి ప్రదక్షిణలో వేలాదిమంది భక్తులు పాల్గొని"ఓం నమఃశివాయ" నామస్మరణతో గుట్టప్రాంతాన్ని మార్మోగించారు.ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా విశేషపుణ్యఫలాలు లభిస్తాయని ఆలయ ప్రధానపూజారి తెలిపారు. భక్తులకు ఆలయ కమిటీ తాగునీరు, ప్రసాద వితరణ వంటి సౌకర్యాలు కల్పించారు. భక్తులరద్దీతో కొడవటూరు గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## 23న సిద్దుల గుట్టలో బహిరంగ వేలం

బచ్చన్నపేట, మే 20 ప్రభాతవార్త :

ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన కొడవటూరు స్వయంభు సిద్దేశ్వరస్వామి దేవస్థానం ఆలయ బహిరంగ వేలం పాటలు 23న శనివారం నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందంవంశీ తెలిపారు. ఇంతకుముందు ఆలయంలో నిర్ణయించిన తేదీల ప్రకారం వేలంపాటలు జరుపగా వేలంలోపాల్గొనడానికి ఎవరూరాకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. తద్వారా మరోగడువు తీసుకొని ఈనెల 23న బహిరంగ వేలం పాటలు నిర్ణయించినట్లు, కాలంలో అందరూహాజరై వేలంపాటలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, ప్రధాన జూనియర్ అధికారులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, సిబ్బంది భాను ప్రకాష్‌రెడ్డి, అర్చకులు సదాశివుడు మహాశివుడు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ

రఘునాథపల్లి, మే 20 ప్రభాతవార్త :

ఖిలాషాపూర్లో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహించారు. బుధవారం గ్రామసర్పంచ్ శాగ కవిత హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆటోస్టాండ్ నుండి ఖిలా వరకు నిర్వహించిన ఈ వాక్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలతోపాటు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో వెంకటేశ్వర్లు హాజరయ్యారు.
ఖిలాషాపూర్ ఖిలాను పరిశీలించి అక్కడి చారిత్రక నిర్మాణాలు, పురాతన ఆనవాళ్లను సందర్శించారు.జిల్లా బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడని కొనిడాయారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు కొర్ర స్వరూప రాజేందర్ నాయక్. బొల్లంఉమారాణి రాజీవ్, రవి, శ్రీనివాస్, సింగిరెడ్డి సునీత శ్రీనివాస్‌రెడ్డి, చైతన్య రాజు, పంచాయతీ కార్యదర్శులు, హైస్కూల్ హెచ్ఎం డాక్టర్ భారత్ రవిందర్. వార్డు సభ్యులు, గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు, సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

బచ్చన్నపేట, మే 20 ప్రభాతవార్త :

పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీషీటర్లకు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్ కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని, అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు. సెటిల్‌మెంట్లు,దందాలు, ఇతర అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కఠినంగా హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. 8మంది రౌడీషీటర్లను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయించారు. భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాలకు పాల్పడబోమని వారితో హామీపత్రాలు తీసుకున్నారు. పోలీసులు ప్రజలకు సూచిస్తూ, గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రౌడీషీటర్లకు భయపడాల్సిన అవసరం లేదని, వారి కదలికలపై పోలీసుల నిఘాఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## వెలంగినికి దళితరత్న

"నర్మెట, మే 20 ప్రభాతవార్త :

నర్మెటకు చెందిన సేవా కార్యకర్త, విద్యావంతుడు ఏనుగుల వెలంగినికి దళిత రత్న అవార్డును ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ హైదరాబాద్ టూరిజంప్లాజాలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో వెలంగినికి అవార్డు అందజేసి శాలువాతో సన్మానించారు. మహేందర్ మాట్లాడుతూ గతపదిహేను సంవత్సరాలుగా దళిత ఉద్యమాలలో పాల్గొంటూ అనాథ, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంతోపాటు సమాజసేవ చేస్తున్న వెలంగిని అభినందనీయుడన్నారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నర్మెట, మే 20 ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు తెలిపారు. బొమ్మకూరు, మల్కపేటలో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి మౌలికవసతులు, సంక్షేమపథకాల తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ఈనెల 26 వరకు కొనసాగుతుందని తెలిపారు. వైద్య శిబిరాలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు బానోతు మహేందర్, మాలోత్ బుజ్జి చందర్, వైద్యాధికారి ఎట్టిరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఎంఈఓ మాడిపల్లి ఐలయ్య, ఎంపిఓ ఆకుల వెంకట మల్లికార్జున్, ఆర్ఐ సింగారపు సాయిబాబా, వైద్యసిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణకుమార్‌కు దళితయువరత్న అవార్డు

"తరిగొప్పుల, మే 20 ప్రభాతవార్త :

ప్రజలకు చేస్తున్న విశేష సామాజిక సేవకు గుర్తింపుగాను తరిగొప్పుల మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సామాజికసేవ కార్యకర్త గుడిపాటి కృష్ణకుమార్‌ను ప్రతిష్టాత్మక దళిత యువరత్న అవార్డుకు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ డా. అల్లిబిల్లి మహేందర్ ఈ అవార్డును ప్రకటించారు. మహనీయుల ఆశయ సాధనకోసం నడుస్తూ, సామాజిక చైతన్యం కోసంచేసిన కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు ఉత్సవాల నిర్వహణకమిటీ చైర్మన్ తెలిపారు. హైదరాబాద్ లోని టూరిజం ప్లాజా లో ఉత్సవాల కమిటీ చైర్మన్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా బుధవారం కృష్ణ కుమార్ కు అవార్డు ప్రధానోత్సవం చేశారు. అవార్డు గ్రహీత కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఈ పురస్కారం నాపై మరింత బాధ్యతను పెంచిందని నా సేవా ప్రయాణానికి మరింత స్ఫూర్తిని ఇస్తుందని సంతోషం వ్యక్తంచేశారు.

## ప్రేమపేరుతో యువతిని మోసంచేసిన వ్యక్తిఅరెస్టు

"బచ్చన్నపేట, మే 20 ప్రభాతవార్త :

ప్రేమపేరుతో యువతిని మోసంచేసిన వ్యక్తిని బచ్చన్నపేట పోలీసులు అరెస్టచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి, తనకు బంధువైన రసూల్ అనేవ్యక్తి గత కొంతకాలంగా ప్రేమిస్తున్నానని వెంటపడుతూ తనను నమ్మించి మోసంచేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు రసూల్‌ను బుధవారం అరెస్టచేసి కోర్టులో హాజరుపర్చగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా బచ్చన్నపేట పోలీసులు యువతులకు సూచనలు చేస్తూ, ఎటువంటి ఆకర్షణలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఆన్‌లైన్ పరిచయాలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.

# చేయూత అథెంటికేషన్‌లో పారదర్శకతకు ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

**ప్రతి గ్రామంలో 20 ఉపాధి పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి**

**40 రోజుల్లో మెటీరియల్ నిధుల పూర్తి వినియోగంపై కలెక్టర్ ఆదేశాలు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 20:

చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్‌నెస్ అథెంటికేషన్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేస్తూ ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి తక్షణమే గ్రౌండింగ్ చేపట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపాధి హామీ పనులు, చేయూత పెన్షన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, సెర్ప్ కార్యక్రమాల అమలుపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే



హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావుతో కలిసి పాల్గొన్నారు.ఉపాధి పనుల్లో వేగం పెంచాలనీ ఆదేశాలు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ పథకం కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి గ్రామస్థాయిలో ఎక్కువ మంది కూలీలు పనుల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. ఉదయం వేళల్లోనే పనులు పూర్తి అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. 40 రోజుల్లో నిధుల వినియోగం పూర్తి..మెటీరియల్ కాంపోనెంట్ కింద అందుబాటులో ఉన్న నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. జూన్ చివరి నాటికి ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.గ్రామ భవనాలపై సమగ్ర నివేదికలుగ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలు అత్యవసరంగా సమర్పించాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. మంజూరైన భవనాలు, ప్రారంభమైన పనులు, పూర్తయిన నిర్మాణాలు, ప్రస్తుత దశల వివరాలు నివేదికలో పొందుపరచాలని సూచించారు.శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టిఅంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలుదివ్యాంగుల సదరం కేంద్రాల్లో సౌండ్‌ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చేయూత పెన్షన్ పంపిణీ నగదు రూపంలో జరిగే సందర్భాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ చంద్రశేఖర్, డీపీవో వెంకయ్య, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఏడీఆర్‌డీఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి కార్యక్రమానికి ఘన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

**జిల్లా స్థాయి వేడుకలకు మంత్రి సీతక్క హాజరు**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే20:

ములుగు, మే 20:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యాచరణ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఇప్పటికే 10 థీమ్స్‌తో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ నెల 22న జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి



అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ బుధవారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి జాబితాలు, ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఆయా శాఖలు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజాప్రతినిధులను విస్తృతంగా ఆహ్వానించాలని సూచించారు. కార్యక్రమానికి అవసరమైన స్క్రీన్, సౌండ్ సిస్టమ్, స్నాక్స్, భోజన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్‌జీ, సంపత్‌రావు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పచ్చి రొట్ట విత్తనాలను అందించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజద్ పాషా.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 20:

ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కితెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా రైతాంగానికి 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు, నాణ్యమైన విత్తనాలు నకిలీ పురుగు మందులు విత్తనాలను అరికట్టాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజద్ పాషా మాట్లాడుతూ... ములుగు జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కనుక సకాలంలో ములుగు జిల్లా రైతాంగానికి నాణ్యమైన పచ్చిరొట్ట విత్తనాలు ప్రత్తి ధాన్యం ఇతర అన్ని రకాల విత్తనాలు సకాలంలో అందివ్వాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు.. ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను పూర్తిగా తగ్గించాలని. నకిలీ పురుగు మందులను విత్తనాలను అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా



డిమాండ్ చేశారు. సబ్సిడీ పైన రైతాంగానికి యంత్రాలు పనిముట్లు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బానోత్ నారాయణ సింగ్, పోరిక మంజు నాయక్ రమేష్. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇంజన్ కొమరయ్య పాల్గొన్నారు.




# ములుగును టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

**చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటాలన్న కలెక్టర్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 20:



ములుగు జిల్లాను పూర్తి స్థాయిలో పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలని, జిల్లాలోని వారసత్వ కట్టడాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. జిల్లా చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను ప్రపంచానికి తెలియజేసే దిశగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "పర్యాటక వారోత్సవాలు" కార్యక్రమంలో బుధవారం ములుగు మండలం జాకారం గ్రామంలో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నేషనల్ హైవే యుటర్న్ వద్ద నుంచి కాకతీయుల కాలం నాటి చారిత్రక శివాలయం వరకు సాగిన ఈ కార్యక్రమంలో అధికారులు, యువత, పర్యాటక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.కాకతీయుల చరిత్రపై కలెక్టర్ ఆసక్తి.హెరిటేజ్ వాక్ అనంతరం కలెక్టర్ పురాతన శివాలయాన్ని సందర్శించి ఆలయ చరిత్ర, ప్రత్యేకతలను పర్యాటక శాఖ గైడ్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని చారిత్రక సంపదను సంరక్షి స్తూ పర్యాటక రంగ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.ములుగు పర్యాటక సంపదకు విశిష్ట గుర్తింపుజిల్లాలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తో పాటు అనేక అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని బొగత జలపాతం, లక్నవరం సరస్సు, మేడారం సమ్మక్కసారలమ్మల ఆలయం, తాడ్వాయి హట్స్, ఏటూరునాగారం వైల్డ్‌లైఫ్ శాంక్చురీ, బ్లాక్‌బెర్రీ ఐలాండ్ వంటి వైవిధ్యభరితమైన పర్యాటక ప్రాంతాలతో ములుగు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.ఇతర రాష్ట్రాల తరహాలో అభివృద్ధి ప్రణాళికలు.కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల తరహాలో ములుగు జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత పటిష్టంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాదిలో సుమారు ఎనిమిది నెలల పాటు పర్యాటక సీజన్ కొనసాగుతుండటంతో హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు.పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు గైడ్స్, పార్కింగ్, స్టాల్స్ నిర్వహణ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, జిల్లా ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రచారం.ములుగు పర్యాటక రంగాన్ని దేశవ్యాప్తంగా మరింత ప్రచారంలోకి తీసుకురావడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, పర్యాటక ప్రేమికులు తమ సూచనలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు, విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి, బీసీడబ్ల్యూఓ ప్రేమలత, డీపీవో వెంకయ్య, డీపీఆర్వో రఫీక్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో రహీమ్, జాకారం సర్పంచ్ దాసరి సమత, టూరిజం శాఖ సిబ్బంది, గైడ్స్, టూరిస్ట్ పోలీసులు పాల్గొన్నారు.



# పేరుకే పసర మేజర్ గ్రామపంచాయతీ

**163 జాతీయ రహదారి చౌరస్తాలో 8 నెలలుగా వెలుగని ఫైడ్ లైట్లు**

**పట్టించుకోని నూతన పాలకవర్గం**

**ప్రమాదాలకు కేరాఫ్‌గా మారిన కూడలి**

గోవిందరావుపేట ప్రభాతవార్త



పేరుకు మేజర్ గ్రామపంచాయతీ అయినా పసరలో మౌలిక వసతులు మాత్రం శూన్యం. గ్రామం మీదుగా వెళ్లే 163వ జాతీయ రహదారి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫైడ్ లైట్లు, గత ఎనిమిది నెలలుగా మొరాయిస్తున్నాయి. రోజూ ఇసుక వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలక కూడలి రాత్రయితే చిమ్మచీకటిగా మారుతోంది.ప్రమాదాలకు ఆహ్వానం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో పాటు చౌరస్తా వద్ద నాలుగు రోడ్లు కలుస్తున్నాయి.ఫైడ్ లైట్లు వెలగకపోవడంతో రాత్రి వేళ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు గాయాలపాలయ్యారు. పాదచారులు రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి. పాలకులకు పట్టదు కొత్త పాలకవర్గం కొలువుదీరి నెలలు గడుస్తున్నా ఈ సమస్యను పరిష్కరించే ఆలోచనే చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించిన నాయకులు, గెలిచాక మొహం చాటేశారని మండిపడుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా "నిధులు లేవు" అనే మాటతో సరిపెడుతున్నారని వాపోతున్నారు. వ్యాపారుల ఇబ్బందులు చౌరస్తాలో చిరు వ్యాపారాలు చేసుకునే వారు చీకటి పడగానే దుకాణాలు మూసుకోవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.డిమాండ్ జాతీయ రహదారిపై ఉన్న చౌరస్తా కావడంతో ప్రమాదాల నివారణకు వెంటనే ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. నూతన పాలకవర్గం వెంటనే మేల్కొని వీధి దీపాలకు ఫైడ్ లైట్లు మరమ్మతులు చేయించి, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## ఏటూరునాగారం వార్త

# విషాదంలో తోడుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, చల్వాయి గ్రామానికి చెందిన మద్దినేని లక్ష్మి గత వారం రోజుల క్రితం మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెలుపుగొండ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులతో కలిసి బుధవారం మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని ఓదార్చి, పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి రూ. 6000/ రూపాయలఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాధ, సుదర్శన్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి నరేందర్ రెడ్డి, బోనగాని సారయ్య, తేళ్ల హరిప్రసాద్, చిక్కుల వెంకటేష్, శివరాత్రి రజిత భిక్షపతి, బండమీది అశోక్, ఎండి రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పిఓ ని మర్యాద పూర్వకంగా కలిసిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.

మంగపేట మే20, ప్రభాతవార్త.



బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు, బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రం లో ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం వద్ద లెనిన్ వస్తాద్ తోప్పోని మర్యాద పూర్వకంగా కలిసి ఆదివాసీ ల సమస్యపైన పలు అంశాల పైన చర్చించి ఆదివాసీ ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై ఉరివేసుకుని ఆత్మహత్య

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మద్యానికి బానిసై ఉరివేసుకొని ఒకరు మృతిచెందిన సంఘటన గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, గ్రామానికి చెందిన నర్రా కిషోర్ (38) ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. గత కొద్దినెలలుగా మద్యానికి బానిసై గతంలో పలుమార్లు తాగి భార్యతో గొడవ పడ్డాడు. బుధవారం ఉదయం కిషోర్ భార్య ఇంట్లోకి నిత్యవసర వస్తువులు తీసుకెళ్లామని కిరాణం షాప్ కి వచ్చింది. ఇంట్లో ఎవరూ సమయంలో కిషోర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య తిరిగి ఇంటికి రాగా తలుపులు ఎంతసేపటికి తీయకపోగా చుట్టుపక్కల వారిని పిలవగా వారు వచ్చి ఇంటి వెనక ఉన్న కిటికీ తలుపులు తీసి చూడగా అప్పటికే కిషోర్ ఉరివేసుకున్నాడని ఆత్మహత్యకు పాల్పడ్డారని స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెండవ ఎస్సై ఎర్రయ్య సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

**ప్రజలకు సేవ చేయడం ఆనందదాయకం**

**ట్రస్ట్ అధ్యక్షులు మహేష్ నాయక్**

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ఎన్ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మల్లంపల్లి మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు భారీగా హాజరయ్యారు. బుధవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించగా, మొత్తం 56 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 26 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ అవసరమైన రోగులను ట్రస్ట్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు ద్వారా హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారికి పూర్తిగా ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడంతో పాటు, కళ్లజోడులు అందజేయడం, వసతి మరియు భోజన సౌకర్యాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే, శస్త్రచికిత్స అనంతరం రోగులను తిరిగి స్వగ్రామాలకు ప్రత్యేక బస్సు ద్వారా పంపించే ఏర్పాట్లు కూడా చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మహేష్ నాయక్ పత్తిపల్లి మాట్లాడుతూ ఈ శిబిరానికి ప్రజలు చూపిన స్పందన అభినందనీయమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రజలకు మరియు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# త్రీఫేస్ కరెంటు సప్లై ని కొనసాగించాలి

గోవిందరావుపేట, ప్రభాతవార్త.

రాత్రి వేళలో త్రీఫేస్ కరెంటు సరఫరా లేకపోవడం వల్ల పామాయిల్ మొక్కలు ఎండవేడికి ఎండిపోతున్నాయని, నీరు అందక పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని పామాయిల్ సాగు చేసే రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో పామాయిల్ రైతులు విద్యుత్ శాఖ అధికారులకు నిరంతరం త్రీఫేస్ సరఫరా చేయాలని ములుగు విద్యు శాఖ డిఈ పులుసం నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. పామాయిల్ సాగు చేసే రైతులు మెట్టు అంతిరెడ్డి సురపనేని వెంకట సురేష్ ఇదునూరి వెంకట పాపిరెడ్డి, అంకం రాజు కొంపెల్లి సమ్మిరెడ్డి రామకృష్ణ మెట్టు రామ్ మల్లారెడ్డి గింజపల్లి వీర రాఘవులు తదితరులు ములుగు డిఈ నాగేశ్వరరావు కలిసి తమ సమస్యను వివరించారు గత నాలుగు సంవత్సరాలుగా పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని చేతికి వచ్చే సమయానికి నీరు అందడం లేదని ఎండ తీవ్రత వల్ల చెట్లు కోల్పోవడం లేదని రైతులు వివరించారు సకాలంలో నీరు అందకపోతే పామాయిల్ చెట్లకు మగ గెలలు రావడం వల్ల కోట్లల్లో నష్టం జరుగుతుందని తిరిగి గెల పునరుత్పత్తి కావడానికి నీళ్ల తరబడి సమయం వేచి ఉండాల్సి వస్తుందని వారు వివరించారు రాత్రి వేళలో నిరంతర త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేసి రైతులను సమస్య నుండి గట్టెక్కించాలని వారు కోరారు దీంతో సానుకూలంగా స్పందించిన డి నాగేశ్వరరావు రైతులకు మేలు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మెడికల్ షాపుల బంద్: గోవిందరావుపేటలో ఫార్మసీ యజమానుల నిరసన

గోవిందరావుపేట: ప్రభాతవార్త.



ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మెడికల్ షాప్ యజమానులు నిరసన తెలిపారు. దేశవ్యాప్త పిలుపు మేరకు మే 20న స్వచ్ఛందంగా అన్ని మెడికల్ షాపులను మూసివేసి బంద్ పాటించారు. బ్యానర్లు, పోస్టర్లతో నిరసన వ్యక్తం చేసిన యజమానులు ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల చిన్న మెడికల్ షాపులు మూతపడుతున్నాయని ఆవేదన చెందారు. నకిలీ మందుల విక్రయాలు, నియంత్రణ లేని ఆన్‌లైన్ అమ్మకాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ మెడిసిన్ సేల్స్‌పై ప్రభుత్వం వెంటనే కఠిన నిబంధనలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజారోగ్యంతో పాటు వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ బంద్‌కు స్థానిక ఫార్మసీ సంఘాలు మద్దతు తెలిపాయి.

# మెడికల్ షాప్ ల బంద్ విజయవంతం

మంగపేట మే20, ప్రభాతవార్త.

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు బుధవారం మంగపేట మండల వ్యాప్తంగా మెడికల్ షాప్ నిర్వాహకులు సంపూర్ణ మద్దతును తెలుపుతూ షాపులు మూసేశారు. ఈ బంద్ లో భాగంగా మండలంలోని మెడికల్ షాప్ యజమానులు కమలాపురం నుండి రాజుపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆన్లైన్ లో మెడిసిన్ అమ్మకాలు, భారీ డిస్కౌంట్లు, నకిలీ ప్రిస్క్రిప్షన్ల ఇస్తు నయా దందాలకు తెరలేపుతున్న వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మెడికల్ షాపు యజమానులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు బర్ల సంజీవరెడ్డి, సెక్రటరీ సామల సాంబశివరావు, కోశాధికారి వాల్మాద్రి శ్రీనివాసరెడ్డి, మెడికల్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వారసత్వ కట్టడాల ప్రాధాన్యత పై హెరిటేజ్ వాక్

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి మే20 ప్రభాతవార్త

వారసత్వ కట్టడాల పరిరక్షణ,వాటి ప్రాధాన్యత పై హెరిటేజ్ వాక్ నిర్వహించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వారోత్స వాల్లో హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని బుధవారం వరంగల్ ఫోర్ట్ లో ఉత్సా హంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ కోట లోని స్వయంభూ శివాలయం నుండి హెరిటేజ్



వాక్ ను ఫోర్ట్ లోని స్వయంభు కాంప్లెక్స్ వరకు కొనసాగించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యా రాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, యూత్ అండ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ టూరిజం అధికారి అనిల్,ఖిలా వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్,జిల్లా అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సుందర్భంగా చారిత్రక ప్రదేశాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.యువత చరిత్ర,సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.వరంగల్ కోర్టులో గైడ్ హమ్జాద్ కాకతీయ ప్రాశస్త్యాన్ని అన్ని కళ్లకు కట్టినట్లు వివరించినందుకు వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# ఇల్లంద గ్రామ ఉచిత వైద్య పరీక్షల క్యాంపు

## నిర్వహించిన బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ సంస్థ

వర్ధన్నపేట/మే 20 ప్రభాత వా

గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఎస్.వి.కె వర్ధన్నపేట హాస్పటల్ వారి ఆధ్వర్యంలో బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ సంస్థ వారి సహకారంతో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయతీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో అందించిన ఆధునిక వైద్య పరీక్షలు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు, అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్వహించిన ఈ శిబిరం గ్రామస్తుల నుండి విశేష స్పందనను పొందింది. ఏ.ఐ బేస్డ్ ఫేస్ స్కానింగ్, అత్యాధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతతో, ముఖ కవళికల విశ్లేషణ ద్వారా ప్రాథమిక ఆరోగ్య స్థితిని అంచనా వేసే పరీక్షలు, హెచ్.బి.ఏ1సి బ్లడ్ టెస్ట్ , రక్తంలో గత మూడు నెలల చక్కెర స్థాయిలను ఖచ్చితంగా తెలుసుకునేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తారు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు , నిపుణుల పర్యవేక్షణలో గుండె పనితీరును తెలిపే ఈసీజీ (నిదిబి), రక్తపోటు (బీపీ), జనరల్ హెల్త్ చెకప్ లను వైద్య నిపుణులు , నిర్వాహకుల పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,ఉపసర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ నాంపెల్లి యాకయ్య, మునుకుంట్ల దేవేందర్,బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ ప్రతినిధులు గోవర్ధన్, డాక్టర్ అనూష ,శిరీష వైద్య సిబ్బంది గ్రామస్తులు అబర్ల సాయిలు,తాండ్ర సంపత్,జిల్లా అజేయ్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్లభావి ధనమైసమ్మ తృతీయ వార్శికోత్సవం

## గోడ ప్రతులను విడుదల చేసిన ఆలయ కమిటీ సభ్యులు

వరంగల్ మే 20 ప్రభాతవార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గం 34 డివిజన్ లోని మెట్ల బావి ధన మైసమ్మ ఆలయం తృతీయ వార్శికొత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ధన మైసమ్మ తృతీయ వేడుకలు పూజా విధానాలకు సంబంధించి గోడ ప్రతులను ఆలయ కమిటీ అధ్యక్షులు తోట బాబన్న ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే నన్నపల్లి నరేందర్, దిడ్డి కుమార్ స్వామి, కరాటే ప్రభాకర్, వడ్డె కోటేశ్వరరావు గజ్జల లింగమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ వందల చరిత్రలో జరిగిన ధనమైసమ్మ ఆలయ పున ప్రారంభం నుండి భక్తులతో పూజలు అందుకుంటుందని అన్నారు. భక్తుల ఆర్థిక సహాయంతో ఆలయ నిర్మాణం అంగరంగ వైభవంగా నిర్మాణం జరిగిందని ఇంకనూ భక్తులు వేడుకలకు విరాళాలు వెచ్చించడం అమ్మవారి కృపకు నిదర్శనమని అన్నారు. ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించే అమ్మవారి తృతీయ వేడుకల్లో భక్తులు అదే సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల భాస్కర్, భైరి శ్యామ్ సుందర్, మెంగని నరేష్, పగడాల సతీష్, మేరుగు అశోక్, , యాద రవి, పూల శ్రీనివాస్, మెంగని ఈశ్వర్, పెట్టెం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# స్థలం పైన దుష్ప్రచారం

## దొంగ పత్రాలు సృష్టించి, ఆపై కబ్జా

## న్యాయం చేయాలని

## వేడుకుంటున్న భాదితులు

వరంగల్ సిటి మే20 ప్రభాతవార్త

భగత్ సింగ్ నగర్ కాలనీ లో గత ఇరువై సంవత్సరాల క్రితం ప్లాట్ నెంబర్ 115 కల్గిన స్థలాన్ని కొనుగోలు చేశామని రేపూడి ప్రభావతి భాస్కర్ లు తెలిపారు.కొందరు కావాలనే సోషల్ మీడియా లో మా స్థలం పైన తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బుదవారం విలేకరుల సమావేశంలో భాదితులు రేపూడి ప్రభావతి భాస్కర్ లు తమ స్థలం కబ్జా పై పలు విషయాలను వెల్లడించారు.వరంగల్ లోని భగత్ సింగ్ నగర్ కాలనీ(లక్ష్మి పురం)లో ప్లాట్ నెంబర్ 115 ను 2002 సంవత్సరం పోలేపాక స్వాతి ఆమె భర్త



పోలేపాక భాస్కర్ లు ఆనారోగ్య ఖర్చుల నిమిత్తం ఇట్టి స్థలాన్ని ఐదు వేలకు అమ్మగా కొనుగోలు చేసినట్లు వారు వెల్లడించారు.మా దగ్గర అన్ని పేపర్లు,ఆధారాలతో సహా ఉన్నాయని భాదితులు వెల్లడించారు.ఈ మద్య కాలంలో జన్ను శాంతమ్మ వారి సంబందికులు కొందరు మా స్థలం లో ఇంటి నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేయగా సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.మా స్థలం కబ్జా చేయాలని తప్పుడు పత్రాలు సృష్టించి,మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న జన్ను శాంతమ్మ,అమె కుటుంబానికి చెందిన వారిపైన పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని వెల్లడించారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను వేడుకున్నారు.లేకుంటే ఆత్మహత్య శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అప్పు కింద ఆ స్థలం నేనే ఇచ్చాను**

ఆనారోగ్యం కారణంగా అత్యవసరం ఉండి రేపూడి ప్రభావతి భాస్కర్ ల దగ్గర ఐదు వేలు అప్పు చేశానని,ఆ అప్పు కింద 115 నెంబర్ కల్గిన స్థలాన్ని ఇచ్చానని పోలేపాక స్వాతి విలేకరుల ముందు వెల్లడించారు.ఇరువై సంవత్సరాల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం ఫలితం గా నివేచన స్థలాలుగా ప్రభుత్వం గుర్తించి పేదలకు ఇచ్చిందని తెలిపారు.నా అవసరం రిత్యా అమ్ముకున్నాని ఎవరి ప్రోద్బలం,ఒత్తిడి లేదని పేర్కొన్నారు.జన్ను శాంతమ్మ కు సంబంధించిన స్థలం కాదని పోలేపాక స్వాతి తెలిపారు.కావున ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని నిజనిర్ధారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని భాదిత కుటుంబానికి చెందిన పలువురు,భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

# వరంగల్ వార్త

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హెచ్ ఈ ఓ

ప్రభాతవార్త పర్వతగిరి :



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని దౌలత్నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ను పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ మూసా మొహమ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలకు నిర్వహిస్తున్న తివిది 1ట్ర పరీక్షలు, టి.డి టీకాల ప్రక్రియతో పాటు చిన్నారులకు అందిస్తున్న 1వ పెంటా, 3వ పెంటా టీకాల నిర్వహణను పరిశీలించారు.టీకాల నిల్వ విధానం, రికార్డుల నమోదు, చిన్నారుల హాజరు వివరాలను తనిఖీ చేసిన ఆయన, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి గర్భిణి, ప్రతి చిన్నారి ప్రభుత్వ టీకా కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.పిల్లలకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని, గర్భిణీలు కూడా నిర్దిష్ట సమయాల్లో పరీక్షలు చేయించుకోవాలని హెచ్ఈఓ మూసా మొహమ్మద్ తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సి పి ,డి సి పి ఆదేశాల మేరకు ప్రమాద హెచ్చరిక బోర్డులు

ప్రభాతవార్త పర్వతగిరి :



వరంగల్ జిల్లా బుధవారం రోజున పర్వతగిరి మండలంలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి గౌరవ వరంగల్ సి పి గారు శ్రీ సంప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు మరియు గౌరవ ఈస్ట్ జోన్ డిసిపి గారు శ్రీ అంకిత్ కుమార్ గారి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు పర్వతగిరి మండల ప్రజల భద్రత కొరకు గౌరవ ఎసిపి మామునూరు శ్రీ ఎన్ వెంకటేష్ గారు మరియు పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి రాజగోపాల్ గారి సూచనల మేరకు పర్వతగిరి ఎస్ హెచ్ ఓ బి ప్రవీణ్ గారు 30 ప్రమాద హెచ్చరిక బోర్డులను పర్వతగిరి మండలం ప్రైవేటు స్కూలు యాజమాన్యాల సహకారంతో తయారు చేయించి రోడ్డు ఇరువైపులా పెట్టించినారు. కావున పర్వతగిరి మండల ప్రజలందరూ ఇట్టి ప్రమాద సూచికలను పాటించి క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని కోరుకుంటున్నాను.

# గీసుగొండ మండలంలో సంపూర్ణ మెడికల్ బంద్

## రడం శ్రీధర్ ఆధ్వర్యంలో

గీసుగొండ ప్రభాత వార్త



వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రడం శ్రీధర్ ఆధ్వర్యంలో సంపూర్ణ బందు పాటించారు.ఆన్లైన్ ఫార్మసీల ద్వారా మందుల విక్రయాలను నిషేధించడం అత్యధిక డిస్కౌంట్ ల పేరుతో నాణ్యతలేని మందులను అమ్మడం, విక్రయించడం, యాంటీబయాటిక్ ను విరివిగా ఉపయోగించడం వలన ప్రజల ఆరోగ్యాలు పాడయ్యే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ బంద్ ప్రకటించడం, అందులో భాగంగానే గీసుగొండ మండల అధ్యక్షులు రడం శ్రీధర్ సంపూర్ణ బందు అమలు చేయడం జరిగింది. ఈ బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రడం శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు.

# విత్తన - ఎరువులలో క్వాలిటీ క్వాంటిటీలో తేడా రావొద్దు

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులలో క్వాలిటీ, క్వాంటిటీలో ఎలాంటి తేడా రావద్దని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టంచేశారు. బుధవారం కలెక్టరెట్‌లోవానాకాలం 2026సన్నాహక సమావేశంలో భాగంగా విత్తన, ఎరువుల, పురుగుమందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ఎవరూకూడా అనుమతిలేని, నాణ్యతలేని విత్తనాలను విక్రయించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలేదా కంపెనీలు నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. తెల్లపేపర్ మీద విత్తనాల అమ్మకాలు జరగకూడదని, ఒరిజినల్ బిల్‌నిర్వహణ ఉండాలని, పూర్తివివరాలతో డీలర్‌సంతకం, రైతుసంతకం ఉండాలన్నారు. డీలర్లందరూ తమవద్ద ఉన్నవిత్తనాలు, ఎరువులస్టాక్ వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. గతసంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదేస్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు సరఫరా చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి కొరత రాకుండా చూడాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా వ్యవసాయఅధికారి అంబికాసోని, డిఆర్డీఓ పీడీభాస్కర్, డీలర్లు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువు

**- మండుటెండల్లో ఇబ్బందులుపడుతున్న ఉపాధిహామీ కూలీలు**

**- తాగునీరు, టెంట్లు, మెడికల్ కిట్లు లేక ఇబ్బందులు**

**- అధికారుల నిర్లక్ష్యంపై కూలీల ఆగ్రహం**

**బచ్చన్నపేట, మే 20 ప్రభాతవార్త :**

గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలుస్తున్న జాతీయ ఉపాధిహామీ పథకంకింద పనులు చేస్తున్న కూలీలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని పలుగ్రామాల్లో ఉపాధిహామీ పనులు కొనసాగుతున్నప్పటికీ, పనిస్థలాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు ఎండల మధ్య అల్లాడిపోతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో కూలీలు పనిచేయడమే భారంగామారింది. ముఖ్యంగా మహిళాకూలీలు, వృద్ధులు తీవ్రఅసౌకర్యానికి గురవుతున్నారు. ఉదయం నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండటంతో కూలీలు గంటలతరబడి ఎండలోనే పనులు చేయాల్సి వస్తోంది. పనిస్థలాల్లో తాగునీరు, నీడకోసం టెంట్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు లేకపోవడంతో కూలీలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. వేసవికాలంలో వడదెబ్బ ముప్పుఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూలీలు మండిపడుతున్నారు.

**- ఇంటి నుంచే నీళ్లు తెచ్చుకుంటున్న కూలీలు..:**

పనిస్థలాల్లో కనీసం తాగునీటిసౌకర్యం కూడా లేకపోవడంతో కూలీలు తమఇళ్ల నుంచే నీళ్లు తీసుకువస్తున్నామని చెబుతున్నారు. ఎండలో పనిచేస్తూ దాహంతో అలమటిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల కూలీలు దూరప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకుని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పని వేళల్లో సమయం వృథాకావడమే కాకుండా కూలీల ఆరోగ్యంపై తీవ్రప్రభావం పడుతోంది.

**- వడదెబ్బ భయం వెంటాడుతోంది..:**

వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ప్రమాదకరస్థాయికి చేరుకోవడంతో ఎప్పుడు వడదెబ్బ తగులుతుందోనని కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్న సమయాల్లో ఎండ తీవ్రత మరింతపెరగడంతో కొందరు కూలీలు తలనొప్పి, వాంతులు, నీరసం వంటి సమస్యలతో బాధపడుతున్నారని సమాచారం. అయినప్పటికీ పనిస్థలాల్లో వైద్య సదుపాయాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**- గతంలో ఉన్న సౌకర్యాలు ఎక్కడ..?**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో ఉపాధిహామీ కూలీలకోసం ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేసేవారని కూలీలు గుర్తుచేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలు కొంతసేపు విశ్రాంతి తీసుకునేలా నీడసౌకర్యం కల్పించేవారని తెలిపారు. అదేవిధంగా మెడికల్ కిట్లు కూడా అందుబాటులో ఉండేవని పేర్కొన్నారు. ఆ కిట్లలో దూది, అయోడిన్, బ్యాండేజ్‌లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి అత్యవసర వస్తువులు ఉండేవనితెలిపారు. పని సమయంలో ఎవరైనా



గాయపడినా లేదా అస్వస్థతకు గురైనా వెంటనే ప్రథమ చికిత్స అందించేందుకు అవి ఉపయోగపడేవని కూలీలు చెప్పారు. ప్రస్తుతం ఆ సౌకర్యాలన్నింటినీ నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

**- స్పందించని అధికారులు..:**

పనిస్థలాల్లో సమస్యల గురించి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. కూలీల ఆరోగ్య భద్రత పట్ల ప్రభుత్వానికి, అధికారులకు చిత్తశుద్ధి లేదని విమర్శిస్తున్నారు. కూలీలు తీవ్ర ఎండలో పనిచేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పరిశీలనకు కూడా రావడం లేదని అంటున్నారు.

**- వెంటనే చర్యలు తీసుకోవాలి..:**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధిహామీ పనిస్థలాల్లో తాగునీరు, టెంట్లు, మెడికల్ కిట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పనివేళల్లో మార్పులు చేయాలని, మధ్యాహ్న సమయంలో విశ్రాంతి సమయం ఇవ్వాలని కోరుతున్నారు. కూలీల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం తక్షణచర్యలు చేపట్టాలని వారువిజ్ఞప్తి చేస్తున్నారు.

## చెరువు పునరుద్దరణ పనులకు శంకుస్థాపన

**జనగామ, మే 20 ప్రభాతవార్త :**

జనగామ పట్టణ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ మరో కీలక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో అమలవుతున్న అమృత్ స్కీమ్



లేక్ రీజనరేషన్ పథకంలోభాగంగా జనగామలో చెరువుపునరుద్ధరణ, సుందరీకరణ పనులకు బుధవారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మొత్తం రూ.92లక్షల అంచనావ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. చెరువుల అభివృద్ధి ద్వారా పట్టణంలో పర్యావరణ సమతుల్యత పెంపొందడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "నల్లా నీటిని" తాగునీటిగా వినియోగంచవద్దు

**జనగామ, మే 20 ప్రభాతవార్త :**

జనగామ పట్టణప్రజలకు జనగామ పురపాలకసంఘం ముఖ్య ప్రకటన విడుదల చేసింది. జనగామ పరిధిలోని చీటకోడూర్ రిజర్వాయర్‌వద్ద ఉన్న మున్సిపాలిటీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న 10రోజులపాటు సరఫరాఅయ్యే నీటిని తాగునీటిగా వినియోగించవద్దని అధికారులు సూచించారు. ఈ కాలంలో అందుతున్న నీటిని ఇతర అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని పురపాలక సంఘం కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరమ్మతు పనులు పూర్తయ్యేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండి సహకరించాలని కోరారు. ప్రజలఆరోగ్యభద్రతదృష్ట్యాఈసూచనలుజారీచేసినట్లుఅధికారులు తెలిపారు.

## శ్రీనివాస్ మృతిపట్ల నేతల నివాళులు

**జనగామ, మే 20 ప్రభాతవార్త :**

జనగామకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఇన్సూరెన్స్ ఏజెంట్, ఆర్యవైశ్యసంఘం నాయకులు అరుగుల శ్రీనివాస్ తీర్థయాత్రలో గుండెపోటుతో అకాలమరణం చెందడం పట్టణంలో విషాదాన్ని నింపింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, వ్యాపారరంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన మృతిపట్ల పలువురు నేతలు, వ్యాపార వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బుధవారం రవాణశాఖ అధికారి కార్యాలయంవద్ద పలువురు రాజకీయ, సామాజిక, వ్యాపార నాయకులు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## జనగామ వార్త



## సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత





**లింగాలఘణపురం, మే 20 ప్రభాతవార్త :**

చారిత్రక సంపద, సంస్కృతి పరిరక్షణ అందరిబాధ్యత అని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాల నేపథ్యంలో బుధవారం హెరిటేజ్ వాక్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా లింగాలఘణపూర్ మండలం జీడికల్ గ్రామచౌరస్తా నుండి అతిపురాతనమైన ఆలయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వరకు హెరిటేజ్ వాక్‌ను నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్నమైన చారిత్రక సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు తెలియజేయాలన్నారు. జిల్లాపర్యాటక ప్రాంతాల ఉనికి భావితరాలకు అందించాలని జిల్లాలో ఉన్న అన్నిపర్యాటక ప్రాంతాలను యువత, పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం శ్రీరాముడి వీరత్వానికి ప్రతీతిగా రెండో భద్రాద్రిగా పేరొందిన ఈ దేవాలయానికి కలెక్టర్ దర్శనానికి వెళ్లగా ఆలయ పూజారులు వేదమంత్రాలతో కలెక్టర్‌కి స్వాగతం పలికారు. స్వామివారి దివ్యదర్శనం అనంతరం పూజారులు కలెక్టర్‌కి వేదఆశీర్వచనం ఇచ్చారు. చివరగా టూరిజం గైడ్ కి సంబందించిన పోస్టర్‌ని కలెక్టర్, అధికారులు, ఆలయ చైర్మన్, పూజారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి నర్సింహారావు, ఎంపీడీఓ, జిసిడిఓ, సర్పంచ్, ఆలయచైర్మన్, ఈఓ, గ్రామస్తులు, టీఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు.

## మెడికలషాపుల బంద్ ప్రశాంతం

**జనగామ టౌన్, మే 20 ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ దుకాణాల బంద్‌లో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని పలు పట్టణాలు, మండల కేంద్రాల్లో మెడికల్ దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. బంద్ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో మందులు అవసరమైన వారికి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా బంద్‌ప్రభావం కనిపించినప్పటికీ ఎక్కడా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనలేదు. వ్యాపారులు, ప్రజలు, అధికారులు పరస్పరం సహకరించడంతో బంద్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

## శ్రీ సరస్వతి అంత్యపుష్కరాలకు కలెక్టర్‌కు ఆహ్వానపత్రిక అందచేత

**జనగామ టౌన్, మే 20 ప్రభాతవార్త :**



శ్రీ సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయశాఖ తరపున అసిస్టెంట్ కమిషనర్ నల్గొండ, పాలకుర్తి ఈవో లక్ష్మీప్రసన్న జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి బుధవారం ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్‌గుట్ట ముఖ్య అర్చక బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, మహేష్, రాజేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం

## మందుల కోసం రోగుల తిప్పలు

**భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త**

ఫార్మసీ వ్యాపార గౌరవంను కాపాడటం, ప్రజారోగ్యంను రక్షించటం కోసం బుధవారం తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతంగా ముగిసింది. ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు వ్యాపార ప్రయోజనాల కోసం కాకుండా ప్రజారోగ్య పరిరక్షణ, చట్టబద్ధమైన ఔషధ పంపిణి వ్యవస్థ, రక్షణ, నకిలీ, అక్రమ మందుల విక్రయాల నివారణ కోసం ఈ బంద్ చేపట్టడం జరిగింది. ఇది కేవలం ప్రజాహితం కోసం మాత్రమే అని ఎటువంటి ప్రయోజనాల కోసం చేపట్టికానందున ప్రజలు మద్దతు పలకాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోరింది. దీంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 226 మందుల దుకాణాలు బంద్‌లో పాల్గొన్నాయి. దీంతో రోగులు మందుల కోసం బుధవారం ఫార్మసీ దుకాణాల ముందు పడిగాపులు కాసారు. బంద్ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో మందుల షాపు యజమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆన్‌లైన్ వేదికల ద్వారా నియంత్రణ లేని ఔషధ విక్రయాలు, నకిలీ ప్రిస్కిప్షన్స్, వైద్యుల పర్యవేక్షణ లేకుండా మందుల సరఫరా, అక్రమ మందుల విక్రయాలు జరుగుతున్నాయని దీంతో



ప్రజల ఆరోగ్యం దెబ్బతీనే అవకాశం ఉన్నందున ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని కోరగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలికాయి. బంద్‌కు సహకరించిన ప్రజలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తౌటం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు వంగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పీచర రామకృష్ణరావు, కోశాధికారి బండారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కూచన కిషన్‌ప్రసాద్, బండి రాములు, గాజుల శరత్‌బాబు, ఆవునూరి గణేష్, పెంట సదానందం, బాసాని వెంకటేశ్వర్లు, నవీన్, సంతోష్, కిరణ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కోట గుళ్ళ శిల్ప సంపద అద్భుతం

## ఆధ్యాత్మిక యోగ గురువు స్వామి అంబర

## గణపేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం

## ఆలయ ప్రాంగణంలోని గోశాల సందర్శన

**గణపురం, మే 20, ప్రభాత వార్త,**



కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల దేవాలయ శిల్ప సంపద ఎంతో అద్భుతమని ఆధ్యాత్మిక యోగ గురువు స్వామి అంబర అన్నారు. బుధవారం స్వామి అంబర యోగ బృందం కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు గణపతి నందీశ్వరునికి, గణపేశ్వరునికి, ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు గంట పాటు యోగ నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట యోగ బృందం శిరీష రవితేజ, పవన్, కృష్ణ మహేందర్ జీవన్, వినిల్ ,రాణి తదితరులు ఉన్నారు.

# కేటికే 01లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

**భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 01లో మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు ఈనెల 18 నుండి సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలను నిర్వహించాలనే ఆదేశాల మేరకు కేటికే 01లో జరిగిన సమావేశంకు ఎస్ఓటుజీఎం కవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశ పారిశ్రామికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, సంస్థ పురోగతి సాధించాలంటే ప్రతి ఉద్యోగి సమిష్టి కృషి, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించాలన్నారు. సింగరేణి సంస్థ అభివృదినద ప్రతి ఉద్యోగి వ్యక్తిగత అభివృద్ధితో ముడిపడి ఉందని, ఉద్యోగులను తమ లక్ష్యాలను సాధించటం కోసం పనిచేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సమిష్టి కృషి అవసరమని, ఇందుకు ప్రతి ఒక్క ఉద్యోగి సహకారం అందించాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, వాటికి అనుగుణంగా ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయటంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణ కోసం ఉద్యోగులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జోతి, పీఓ శ్యాంసుందర్, డీజీఎం రాజేశ్వర్, కృష్ణప్రసాద్, రాజారావు, రమాకాంత్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, గని మేనేజర్ ప్రవీణ్‌విక్రమ్, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు జి శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, సీఎంఓఏఐ ప్రసిడెంట్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించాలి

**భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త**




కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించాలని ఏఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోనఇ మోడీ ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా ధరలను పెద్ద ఎత్తున పెంచటం జరిగిందన్నారు. ఈ ధరల పెంపుతో అన్ని వర్గాల ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డిజిల్ ధరల మూలంగా నిత్యావసర సరుకులు, కూరగాయలు, ఇతర అవసరాలపై పడుతుందన్నారు. ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వం పేదలపై భారం మోపటం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని కోరారు.

# మృత కుటుంబానికి కోటి నష్టపరిహారం చెల్లించాలి



**భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఇటివల మృతి చెందిన కేటికే 1వ గనికి చెందిన కార్మికుడు వన్నె సంపత్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఏఐటియుసి అనుబంద కాంట్రాక్ట్ వర్కర్ ఇంచార్జ్ నూకల చంద్రమౌళి డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో గని మేనేజర్‌కు ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేటికే 1వ గనికి చెందిన వన్నె సంపత్‌కుమార్ గత నెల 19న విధులకు హాజరయ్యే క్రమం లో ప్రమాదంకు గురికావటం జరిగిందన్నారు. మంజూర్‌నగర్ ఆసు పత్రిలో చికిత్స కోసం చేర్పించగా కార్పోరేట్ ఆసుపత్రికి తరలించటం జరిగిందని, ట్రీట్‌మెంట్ తీసుకుంటూ ఈనెల 3న మరణించగా భూపాల పల్లి ఏసిఎంఓ మద్యం సేవించటం వలన ప్రమాదం జరిగిందని తప్పుడు రిపోర్టు ఇవ్వటం వలన కోటి రూపాయల ఇన్సు రెన్స్ క్లెయిమ్ కావటం లేదన్నారు. పోలీసులు మాత్రం ఆల్కహాల్ సేవించి లేదని నిర్ధారణ చేశారని, అటువంటి సమయంలో ఏసీఎంఓ ఇచ్చిన రిపోర్టుతో కార్మిక కుటుంబానికి నష్టపరిహారం రావటం లేదని ఈ విషయంలో సింగరేణి ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. నాయకులు ఎం లింగయ్య, కే శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**చిట్యాల, మే 20 ప్రభాతవార్త:**

మండలంలోని కైలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు గ్రామ సర్పంచ్ కొడారి ఓదెలు బుధవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ ఓదెలు తెలిపారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు వీస్తున్నందున సమయాన్ని సరిచేయాలని కోరారు. కూలీలకు ఎండ తగలకుండా టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ ఓదెలు పేర్కొన్నారు. సర్పంచ్ సేవల పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజీరా బేగం, ఉపసర్పంచ్ చింతల లక్ష్మీ ్ర సదానందం, టెక్నికల్ అసిస్టెంట్ స్రవంతి, మేటు తాత రాజు, ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



# ఐకెపి వివోఏల పని భారం తగ్గించి..వేతనం పెంచాలి.

## వివోఏ ల రాష్ట్ర అధ్యక్షురాలు మారేపల్లి మాధవి

## రూపురెడ్డి పల్లెలో వివోఏల ముఖాముఖి సమావేశం

**రేగొండ మే 20 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఐకెపి వివో ఏలకు పని భారం తగ్గించి వేతన పెంపు హామీలను వెంటనే అమలు చేయాలని ఐకెపి వివోఏల రాష్ట్ర అధ్యక్షురాలు మారేపల్లి మాధవి కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లె బుధవారం ఫంక్షన్ హాలులో వివో ఏల ఉద్యోగుల సంఘం ముఖాముఖి సమావేశం నిర్వహించారు రేగొండ మండలంలోని రూపురెడ్డిపేట గ్రామంలో వివో ఏల జిల్లా అధ్యక్షులు గాజుల రాజ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐకెపి వివో ఏల రాష్ట్ర అధ్యక్షురాలు మారేపల్లి మాధవి హాజరై మాట్లాడారు. ప్రతి వివో ఏ సమస్యలు ఎదుర్కొన్నటువంటి ఆర్థిక మరియు పని ఒత్తిడి చాలీచాలి వేతనాలతో ఆఫ్లైన్లో, ఆన్లైన్లో పనులు చేస్తున్నామని, పనికి తగ్గ వేతనం లేక పలు అవస్థలు ఎదుర్కొంటున్నామని అధ్యక్షురాలు మాధవి ఆవేదన వెలువచ్చారు. వివో ఏలు ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వం , సీఈఓ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షురాలు మారెపల్లి మాధవి అన్నారు. సీఈవో కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందని, ఆ హామీలు జూన్ రెండో తేదీన అమలు చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. వేతనం గురించి మాత్రం ప్రభుత్వంతో మాట్లాడి చెప్తానని హామీ ఇవ్వడం జరిగిందని,ఇచ్చిన హామీలు జూన్ రెండున అమలు కాకపోతే జిల్లా, రాష్ట్ర కమిటీలు తీసుకునే నిర్ణయంతో అందరూ భాగస్వాములు కావాలని మాధవి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వివో ఏలు ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పట్టూరి తిరుపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహినుద్దీన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలు దాసరి రమేష్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా కోశాధికారి తిరుపతి జిల్లా కార్యదర్శి కోండ్ర రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ టేకుమట్ల మండల అధ్యక్షుడు సుమతి చిట్యాల మండల అధ్యక్షురాలు రజిత జిల్లా కార్యదర్శి భద్రయ్య కుమార్ వివిధ గ్రామాల వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# చేయుత పెన్షన్ సర్వేను పారదర్శకంగా పూర్తిచేయాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ప్రధానకార్యదర్శి కిషోర్**

మహబూబాబాద్ టౌన్,మే20,(ప్రభాతవార్త):



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నరేగా, చేయుత పెన్షన్ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ నరేగా కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30వరకు కొనసాగుతుందని జూలై 1 నుండి కొత్తగా వీబీజ రామ్‌జి పథకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు 15లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా వెంటనే ఆ సంఖ్యను 20లక్షలకు పెంచాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధిహామి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా 41లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని అందులో పోస్టల్ శాఖ ద్వారా 21లక్షల మందికి, మరో 20లక్షల మందికి బ్యాంకుల ద్వారా పెన్షన్ అందుతుందన్నారు. ఫేస్ రికగ్నిషన్ విధానం అమలుతో మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లిన లబ్ధిదారుల కారణంగా ఇప్పటికే 20వేల పెన్షన్లు తగ్గినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు లైవ్ అథెంటికేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, తెలంగాణలో మాత్రమే ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా సదరం కేంద్రాలు ఏర్పాటు చేసి దివ్యాంగుల అంచనా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుకు సంబంధించి నూతన జీవో విడుదలైందని ఈ పథకం అమలు బాధ్యత గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ అయినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉపాధిహామి కూలీల సంఖ్యను పెంచి పని కల్పించాలని ఎంపీడీవోలకు లక్ష్యాలను నిర్దేశించారు. గ్రామీణ అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జిల్లాకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

గార్ల,మే20,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఆర్ఎఫ్ పథకం కింద రూ.20కోట్లతో గార్ల-రాంపురం మధ్య ఉన్న పాకాల యేటిపై బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతుండగా కురవి మండలం గుండ్రాతిమడుగు వరకు తారు రోడ్డు, ల్యాండ్ ఎక్విటేషన్ కొరకు మరో 12కోట్ల రూపాయలను మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో గార్ల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ

**-ఇచ్చిన హామిని నెరవేర్చాం**

**-హైమాగార్డెన్‌లో మిషన్ భగీరథ నీరు విడుదల**

**-19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్**

మహబూబాబాద్ టౌన్,మే20,(ప్రభాతవార్త):



గత మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డులోని హైమాగార్డెన్ వాసులకు ఇచ్చిన హామి మేరకు మిషన్ భగీరథ నీటిని విడుదల చేసినట్లు వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటిని బుధవారం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఒక్కొటిగా అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషిచేస్తున్నట్లు తెలిపారు. మే నెలలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా బోర్లు, బావులలో నీరు అడుగంటి పోయాయని నీటిని వృధా చేయకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. 19వ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకవస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామి ఇచ్చారు. హైమాగార్డెన్ ఏర్పాటై అనేక సంవత్సరాలు అవుతుందని నేటి వరకు నీటి సౌకర్యం లేక వాలనీవాసులు ఇబ్బందులు పడ్డారని వారి ఇబ్బందులను గత ఎన్నికల తమ దృష్టికి తీసుకరాగా నన్ను గెలిపిస్తే తక్షణమే ఈ సమస్యను పరిష్కరిస్తానని చెప్పి ఇచ్చిన మాట మేరకు హైమాగార్డెన్‌కు మిషన్ భగీరథ నీటిని అందించామని తెలిపారు. ఈ సందర్భంగా హైమాగార్డెన్ వాసులు ఆనందం వ్యక్తం చేసి వార్డు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి లెనిన్, జానకిరామ్, ఆళ్ల వెంకటేశ్వర్లు, రాఘవేందర్‌రావు, విశ్వనాథం, శ్రీనివాస్, విజయ్, శ్రీధర్, రమణ, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

## హాట్సాఫ్ చిట్యాల పోలీస్

**ధాన్యం దిగుమతులపై ఆరా**

**పోలీసులపై రైతన్నలు ప్రశంసలు జల్లు**

చిట్యాల, మే 20 (ప్రభాతవార్త):



ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలని ఎస్పై పోచంపల్లి సతీష్ మిల్లర్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని మహావీర్, లక్ష్మీ నరసింహ, శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీలను సందర్శించారు. మిల్లర్ల ఎదుట బారులు తీరిన వాహనాలను చూసి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లర్లు, హమాలీలతో మాట్లాడారు. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన ఉత్పత్తులను దిగుమతుల్లో జరిగే జాప్యం గురించి అడిగి తెలుసుకున్నారు. హమాలీల సంఖ్యను పెంచి దిగుమతులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. రైతులకు, డ్రైవర్లకు మిల్లుల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రైతులకు ఏ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా, చూసేందుకు నిత్యం తమ సిబ్బందిని పర్యవేక్షణలో పంపించడం అభినందనీయమని రైతులు కొనియాడుతున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు రైతుల కష్టాలను తీర్చేందుకు మిల్లర్ల ను సందర్శించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల రైతులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతుల కష్టాలపై దృష్టి సారించి, మిల్లర్లను తనిఖీలు చేపడుతున్న విషయం తెలిసిందే. హాట్సాఫ్ చిట్యాల పోలీస్ అని రైతన్నలు కితాబు ఇవ్వడం హర్షదాయకం. చిట్యాల పోలీస్ సేవల పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ధాన్యం దిగుమతుల విషయంలో నిత్యం పర్యవేక్షి స్తే మంచి ఫలితాలు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వైకల్యం సంకల్పానికి అడ్డుకాదు

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,మే20,(ప్రభాతవార్త):



వైకల్యం శరీరానికే తప్పా సంకల్పానికి అడ్డుకాదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం అలింకో సంస్థ సహకారంతో స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే పాల్గొని ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల జీవితం సులభతరం కావడానికి అవసరమైన ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, వాకింగ్ స్టిక్స్, శ్రవణ యంత్రాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు దివ్యాంగులకు, అణగారిన వర్గాలకు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దివ్యాంగులు తమ దివ్యాంగతను జయించి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి ఎదిగిన ప్రముఖులు స్ఫూర్తిదాయకం అన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైన సాధించవచ్చన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతిరమేష్, డిఈవో సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ కాటా భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట

మరిపెడ,మే20,(ప్రభాతవార్త):



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని నేతావత్, పర్కజాల తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండయ్య అన్నారు. బుధవారం మండలంలోని నేతావత్ తండాలో పాఠశాలలో ప్రహరీగోడ నిర్మాణ పనులకు పంచాయతీరాజ్ ఏఈ అజయ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు డిజిటల్ విద్యా సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ అజయ్ మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. తండాపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గార్ల,మే20,(ప్రభాతవార్త):




రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఎన్నికల హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుత మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రైతుభరోసా కింద 15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. త్వరలోనే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తామన్నారు. అదేవిధంగా మండల రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేని మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. రాంపురం, మద్దివంచ ప్రజలకు ఎన్నో ఎండ్లుగా తీవ్రమైన సమస్యగా ఉన్న పాకాల చెక్‌డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతి, సభ్యులు, వెంకటేశ్వర్లు, వీరస్వామి, గోవింద్, నాగమణి, ఈశ్వర్‌లింగం, ఎల్లయ్య, రమ, బాబు, మౌలానా, శ్రీను పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేస్తాం**

**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

*నరసింహుల పేట మే 20 ప్రభాతవార్త*

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో కళ్యాణ లక్షి ్మ చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచి ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రైతులకు నిరంతరం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పంటలకు పంట పెట్టుబడి సాయం ప్రమాదవశాత్తు రైతు మృతి చెందుతే వారి కుటుంబానికి 5 లక్షల బీమా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర సన్న రకం ధాన్యానికి బోనస్ రెండు లక్షల రుణమాఫీ మాఫీ చేసి రైతుల పక్షాన నిలిచిన జరిగిందన్నారు ఇదే కాకుండా ప్రతి నిరుపేదకు డబల్ బెడ్ రూమ్ మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసి ప్రజల పక్షాన నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన పేర్కొన్నారు దీంతోపాటు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం 60 మందికి కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కులు 35 మందికి సుమారు 10 లక్షలు 50 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జింకల రమేష్ దేవస్థానం చైర్మన్ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్ లింగారెడ్డి యూత్ నాయకులు సతీష్ గౌడ్ అవిలయ్య ఏకే ఖాన్ మధు వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు

*నెల్లికుదురు మే 20 ప్రభాతవార్త :*

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షులు బొల్లు మురళి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు బాణాసంచా పేల్చుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్ నాయక్ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నియోజకవర్గంలోనే నెల్లికుదురు మండలం తో పాటు బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి అధికంగా సంక్షేమ పథకాలు ఇచ్చి మండలాన్ని,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, విన్నాకుల శ్రీనివాస్ , యాసం రమేష్, బానోత్ భోజ్య, బత్తిని అనిల్,పులి రామచంద్రు, ఆదిరెడ్డి, మల్లేశం, వెంకటేష్ జెల్ల సోమయ్య, ఎస్ కే అజీమ్, పిడుగు యాకయ్య, పిట్టల యాకయ్య, యాదగిరి, వీరన్న, నోముల వెంకన్న, రామ్ రెడ్డి, కారం ప్రశాంత్, వెంకట్ రెడ్డి మోహిన్ పాషా, తదితరులు పాల్గొన్నారు



# మండలంలో 14 వివో భవనాలు మంజూరు

*నెల్లికుదురు మే 20 ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 14 నూతన వివో భవనాలు మంజూరి అయ్యాయని ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ



గ్రామాల్లో మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించడంతోపాటు సంఘపరమైన ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి అనువుగా ప్రభుత్వం మండలంలోని బోటిమీది తండా, బ్రాహ్మణ కొత్తపల్లి, కాచికల్, నైనాల, రత్తిరామ్ తండ, శ్రీరామగిరి, సొల్లతండా, బడి తండా, ఎర్రబెల్లి గూడెం, వస్త్రం తండా, రామన్నగూడెం, నెల్లికుదురు గ్రామాలకు ఒకటి చొప్పున మునిలవేడు గ్రామానికి రెండు వివో భవనాలు మొత్తం 14 భవనాలు మంజూరు కాగా ఒక్కో భవన నిర్మాణానికి రూ" 10 లక్షలు ఖర్చు అవుతుంది అన్నారు

# పామాయిల్ తోటకు మంటలు..

*నరసింహుల పేట మే 20 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఫామాయిల్ తోటకు నిప్పు అంటుకుని సుమారు రెండు ఎకరాల పామాయిల్ చెట్లు మంటల్లో కాలిపోయాయి. విషయం తెలుసుకున్న తోట యజమాని తోట సురేష్ మరియు కదుదుల రామకృష్ణ,వెన్నం రవీందర్ రెడ్డి తోట వద్దకు చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే రెండు ఎకరాల మేర ఫామాయిల్ తోట మంటకు దగ్ధమైంది..



# కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలి

*నరసింహుల పేట మే 20 ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని బిజెపి మండల పార్టీ



ఆధ్వర్యంలో బుధవారం ఆర్ ఐ అఖిల్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన కనీస వసతులు ఏర్పాటు చేయలేదని కొనుగోలు కేంద్రాల వద్ద దళార్ల ప్రమేయం మ్యాచర్ కాంటాలు నిర్వహించిన బస్తాలను తరలించడంలో కూడా నిరక్ష ్యంగా వివరిస్తున్నారని ఇప్పటికైనా రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని కనీస వసతులు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల వద్ద త్వరగా క్వాంటలు నిర్వహించి మిల్లర్లకు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కేంద్రం టిఆర్ఎస్ నాయకులు

*నరసింహుల పేట మే 20 ప్రభాతవార్త*

ఇటీవల బదిలీలో భాగంగా మండల కేంద్రానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్ మాజీ యూత్ మండల అధ్యక్షుడు బండి రమేష్ టిఆర్ఎస్ మాజీ వార్డ్ నెంబర్ ఎండి మదర్ ఎస్సై మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# తొర్రూరు వార్త



# ఉత్సాహంగా కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

**విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేసిన దాత వజినెపల్లి శ్రీధర్**

*ఇనుగుర్తి, మే 20, ప్రభాతవార్త:*

స్థానిక జెడ్పీ హైస్కూల్ లో వీఈడీసీ, వందేమాతరం ఫౌండేషన్, ఎన్ఎఫ్ హెచ్ సీ సంయుక్త ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సమ్మర్ స్పెషల్ కోచింగ్ క్యాంప్ ఉత్సాహంగా కొనసాగుతోంది. శిబిరంలో ఇద్దరు వాలంటీర్లు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా వారిలో సృజనాత్మకతను వెలికితీసేలా చిత్రలేఖనం, క్విజ్ తదితర పోటీలను నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్ద వజినపెల్లి శ్రీధర్ సేట్ అందించిన రూ.2000 ఆర్థిక విరాళంతో విద్యార్థులకు ఉప్మా, చట్నీతో కూడిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉచితంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా శిబిరానికి అండగా నిలుస్తున్న దాత వజినపెల్లి శ్రీధర్ కు, కార్యక్రమ నిర్వహణకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధికి భవిష్యత్ తరాల విద్యపై ఇలాంటి ప్రోత్సాహం ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దార్ల రాంమూర్తి, ప్రతినిధులు గుజ్జునూరి బాబూరావు, పరుపాటి దేవేందర్ రెడ్డి, కర్ర మధుసూదన్ రెడ్డి, బొల్ల కొమురయ్య, వాలంటీర్లు స్వప్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీపై హర్షం

**కేసులు లేకపోయినా.. పోరాడిన విద్యావంతులకూ న్యాయం చేయాలని డిమాండ్**

**ప్రభుత్వానికి ఇనుగుర్తి మండల టీయూఎఫ్ ప్రతినిధుల విజ్ఞప్తి**

*ఇనుగుర్తి, మే 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారుల గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కే.కేశవరావు (కేకే) నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) ఇనుగుర్తి మండల కమిటీ తీవ్రంగా స్వాగతించింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూనే, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీలోపు క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేసిన ప్రతి ఒక్క ఉద్యమకారుడిని గుర్తించాలని కోరింది. ఈ సందర్భంగా టీయూఎఫ్ ఇనుగుర్తి మండల కమిటీ బాధ్యులు మాట్లాడుతూ.. కేకే అధ్యక్షతన ఏర్పాటైన ఈ ప్రతిష్టాత్మక కమిటీలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి వంటి ఉద్యమ నేపథ్యం ఉన్న నేతలకు చోటు కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో కేవలం పోలీసు కేసులు (ఎఫ్ఐఆర్) నమోదైన వారిని మాత్రమే ప్రామాణికంగా తీసుకోకుండా, క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పోరాడిన ప్రతి ఒక్కరినీ పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన వంటావార్పు, రాస్తారోకోలు, నిరసన దీక్షలు, ధర్నాల్లో అనేకమంది పీజీ, డీఎస్సీ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువత ప్రాణాలకు తెగించి పోరాడారని వారు గుర్తుచేశారు. ఆనాడు తమపై కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎక్కడ దూరమవుతామో అనే ఆందోళనతో ఎఫ్ఐఆర్ లకు దూరంగా ఉంటూనే.. సాహసోపేతంగా, హోరాహోరీగా ఉద్యమాన్ని ముందుకు నడిపించిన విద్యావంతులను సైతం ఈ కమిటీ ద్వారా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని టీయూఎఫ్ నేతలు ప్రభుత్వానికి మరియు



కమిటీ సభ్యులకు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇనుగుర్తి మండల ఉద్యమకారులు గండు నాగన్న, కూటికంటి మధు, మామిడి శోభన్ బాబు, వేముల శ్రీనివాస్, నవనందుల శ్రీనివాస్, పప్పుల వెంకన్న (టీచర్), తదితర విద్యావంతులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు

*ఇనుగుర్తి, మే 20, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఇనుగుర్తి మండల కేంద్రంలో నాయకులు, ఆయన అభిమానులు అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి, ఒకరికొకరు



మిఠాయిలు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బేతమళ్ళ చంద్రయ్య, బొబ్బిలి మహేందర్, అయ్యగారి పల్లె సర్పంచ్ మలిశెట్టి శోభన్, మాజీ సర్పంచ్ లు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్ బాబు, గండు నాగన్నలు విశేషంగా పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, ఎండి రహీంలతో పాటు పార్టీ ముఖ్య నాయకులు గుజ్జునూరి వెంకన్న, పప్పుల వెంకన్న 108, పప్పుల వెంకన్న టీచర్, గుండ్రపెల్లి దేవేందర్, పరుపాటి దేవేందర్ రెడ్డి, కందునూరి వెంకన్న, మోటమారి యాకసాయిలు, బూర రజినికాంత్, మునిగంటి కుమార్, చాగంటి జంపయ్య, గడ్డం శ్రీకాంత్, పెండ్లి మహేందర్, చీదురు రాము, ముత్తయ్య, బేతమళ్ళ మనోజ్, పప్పుల శ్రీశైలం తదితర నాయకులు పాల్గొని శంకర్ నాయక్ కు తమ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలంతా జనగణన పట్ల అవగాహన కల్గి ఉండాలి

### చిన్ననాగారంలో ఆకట్టుకున్న టీఎస్ఎస్ కళాకారుల ప్రచారం

*ఇనుగుర్తి, మే 20, ప్రభాతవార్త:*

భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 2027 జనాభా గణన కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జారీ చేసిన ఆదేశాల మేరకు, జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్ర కుమార్ పర్యవేక్షణలో బుధవారం నాడు ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మునికుంట్ల ఐలేష్ కుమార్ నేతృత్వంలోని కళాబృందం తమ అద్భుతమైన కళారూపాల ప్రదర్శనతో గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. భవిష్యత్ సంక్షేమ పథకాలు, ప్రణాళికల రూపకల్పనకు సమగ్రమైన, కచ్చితమైన గణాంకాలు ఎంతో కీలకమని కళాకారులు స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే జనాభా గణన, గృహ జాబితా నమోదు కార్యక్రమాలకు ప్రజలంతా ఎలాంటి అపోహలు లేకుండా అధికారులకు పూర్తి సహకారం అందించాలని, పక్కా వివరాలు నమోదు చేయించాలని వారు ఆటపాటల ద్వారా విజ్ఞప్తి చేశారు. వినోదంతో పాటు విజ్ఞానాన్ని, చైతన్యాన్ని పంచిన ఈ ప్రదర్శన స్థానికులను ఎంతగానో అలరించింది. ఈ విశేష కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, ఇతర గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొనగా, ప్రదర్శనలో కళాకారులు కంబాలపల్లి సత్యనారాయణ, మెరుగు రవీందర్ గౌడ్, బక్కి యాదయ్య, దేశెట్టి ప్రవీణ్ కుమార్, వజ్జ రాజ్యలక్ష్మి ృ, రోజా, కొదుమూరి కీర్తి, దర్శనం యుగంధర్, సాసు పరమేష్, ఆరేపల్లి నరేష్, భిక్షపతి తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రం

*కేసముద్రం, మే 20, ప్రభాతవార్త*

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలను ఒక వైపు



తగ్గించాలని ప్రజలు ఆందోళన చేస్తుండగా మళ్లీ ధరలు పెంచడం దారుణం అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పెరిగిందని, పెట్రోల్ ధరల పెంపుతో రవాణా నిత్యవసర సరుకులు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేట్ వర్గాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని విమర్శించారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనేక రాయితీలిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపడం సరైంది కాదన్నారు. ఇది ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమా లేక ప్రజలను నిలువు దోపిడీ చేసే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, మే 20, ప్రభాతవార్త*

ఇటీవల ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గద్దల ప్రభాకర్ అకాల మరణం




చెందగా వారి కుటుంబానికి కేసముద్రం జడ్పీహెచ్ఎస్ పాఠశాల 198788 బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. గద్దల ప్రభాకర్ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులు, ముగ్గురు ఆడపిల్లలు కావడంతో ప్రభాకర్ చిన్ననాటి స్నేహితులు 18,500 ప్రభాకర్ భార్య సునీతకు అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపాక వెంకట్ నారాయణ, కోమటిరెడ్డి పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*కేసముద్రం, మే 20, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను బాణసంచ కాల్చి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమార్ ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం మాజీ సర్పంచ్ ఎల్ల బోయిన సారయ్య గోపి ప్రవీణ్ శ్రీను సందీప్ శ్రీను సంకు శ్రీను చారి దేవేందర్ పాల్గొన్నారు.






## గూడూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

*గూడూరు, మే 20, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం గూడూరు మండలంలో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్స వాలు చేసారు. వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి



కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని రాజనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన సంగెపు వీరస్వామి, గూడూరులో మృతి చెందిన తంగెళ్లపల్లి వెంకన్నల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో విధినిర్వహణలో మృతి చెందిన మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ బొమ్మగాని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించి అమర జవాన్‌కు నివాళులర్పించారు. రెండు రోజుల క్రితం నర్సంపేట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంగంపేట శివారు పాల్యాతండాకు చెందిన భార్యాభర్తలు బోడ రమేష్, పూలమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వారి చిత్రపటాల వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గూడూరులో హెరిటేజ్ వాక్

*గూడూరు, మే 20, ప్రభాతవార్త*

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలో బుధవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం, చోళుల కాలం నాటి లక్ష్మీనారాయణస్వామి ఆలయాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సందర్శించారు. ఆలయాల ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా హెరిటేజ్ వాక్




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతి అధికారిణి స్వరూపరాణి, సర్పంచ్ వాంకుడోతు నునితా కోవమ్మాలు నాయక్, ఇంచార్జి ఎంపిడిఓ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయతి కార్యదర్శి మధుమోహన్‌నాయుడు, హిందూఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతి సిబ్బందితో పాటు రాజేష్, రాములు, షాజాన్ పాల్గొన్నారు.

## సివిల్స్ పరీక్షనైనా సమర్థవంతంగా నిర్వహించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 20 ప్రభాతవార్త :*

ఈనెల 24 ఆదివారం నాడు దరిదాపు తొమ్మిది లక్షలమంది విద్యార్థులు హాజరవుతున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్ సివిల్స్ నైనా సమర్థవంతంగా ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా లీకేజీకి అవకాశాలు లేకుండా నిర్వహించాలని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. 23లక్షలమంది విద్యార్థులు రాసిన నీట్‌ప్రశ్నాపత్రం లీకైన నేపథ్యంలో దేశంలో జరుగుతున్న పరీక్షలపై విద్యార్థులు నమ్మకం కోల్పోతున్నారు కాబట్టి సివిల్స్ పరీక్షనైనా ఎలాంటి ఆరోపణలకి తావులేకుండా నిర్వహించాలని ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్ర శాసనసభ ఎన్నికలకి సిఆర్‌పిఎఫ్‌ని వినియోగించిన కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయి కీలకమైన పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి సిఆర్‌పిఎఫ్‌ని ఉపయోగించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. మోడీ



అధికారంలోకి వచ్చిన తరువాత 89పర్యాయాలు ప్రశ్నాపత్రాలు లీక్ అయినాయి కాబట్టి పరీక్ష పై చర్చ లాంటి కార్యక్రమాలతో కాలం వెళ్లదీయకుండా విద్యార్థులకు నమ్మకం కలిగేవిధంగా పరీక్షలు నిర్వహించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీలో ముగ్గురు ప్రొఫెసర్ల పాత్ర ఉండటం అత్యంత శోచనీయమని విమర్శించారు.

# వరంగల్ ప్రభుత్వ నేత్ర వైద్య ఆసుపత్రికి మహర్దశ

**అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**100 పడకలకు విస్తరణ,**

**రూ. 1.73 కోట్లతో అత్యాధునిక పరికరాలు ప్రారంభం**



**వరంగల్ సిటి మే20 ప్రభాతవార్త**

వరంగల్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా రూ. 75 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు,ఐ హాస్పిటల్ ను అత్యాధునిక వైద్య సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని తెలిపారు.వర్కర్స్ ను విధినిర్వహణలో ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షి ంచేది లేదని పేర్కొన్నారు.సికేఎం ఆస్పత్రి లో తల్లి బిడ్డలను పుట్టింటి నుండి సాగనంపినట్లు గా 108 వాహనం ద్వారా ఆసుపత్రి నుండి ఇంటికి చేర్చాలని సికేఎం సూపర్డెంట్ ను ఆదేశించారు.పేషంట్ బిడ్డతో డిశ్చార్జ్ వీడియోలు సోషల్ మీడియా ద్వారా వైరల్ చేసి పేషెంట్ మాటలను ప్రజలకు తెలిసే విధంగా పబ్లిసిటీ ఇవ్వాల్సి ందిగా మంత్రి పేర్కొన్నారు. నార్మల్ డెలివరీలకు ప్రోత్స హించి,యోగా మాస్టర్ను ద్వారా నర్మర్ డెలివరీ చేయించేలా చూడాలన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సి కె ఎం ఆసుపత్రికి ఐదు బెడ్స్ ను డొనేట్ చేస్తానని హామీ ఇచ్చారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఆసుపత్రుల అభివృద్ధికి అడ్మినిస్ట్రేషన్ కమిటీని ఏర్పాటు చేసి ఆసుపత్రిలో మెరుగైన వైద్య వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.75 పడకల సామర్థ్యాన్ని 100 పడకలకు పెంచుతూ ప్రభుత్వానికి నివేదికలు పంపించేందుకు నిర్ణయం తీసుకున్నారు.మూడో దశ విస్తరణలో భాగంగా కార్నియా,గ్లాకోమా,రెటినా మరియు స్క్వింట్ విభాగాల యూనిట్లను 4 నుండి 6కు పెంచుటకు నిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ ద్వారా రూ. 1.73 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాలను కొనుగోలుకు ఆమోదం.భద్రత, పారిశుధ్యం,పేషెంట్ కేర్ సిబ్బందిని 32 నుండి 62 మందికి పెంచుతున్నట్లు ప్రకటించారు.ఖాళీగా ఉన్న టెక్నికల్,నాన్‌టెక్నికల్ పోస్టులను ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులను పెంపొందించేందుకు, ఆసుపత్రి ప్రాంగణంలో వాణిజ్య దుకాణాలను నిర్మించి అద్దెకు ఇవ్వాలనే ప్రతిపాదనపై చర్చించారు.ఈ కార్యక్రమానికి అడ్మిన్ కమిటి మెంబెర్స్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైబి గణేష్,జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,డిబిసిడిఓ పుష్పలత, డి ఎస్ డి ఓ భాగ్యలక్ష్మి ్మ, ఇరిగేషన్ ఈ సునీత, ఎంజీఎం సూపర్డెంట్. హరిచంద్ర రెడ్డి, డాక్టర్లు జి ఆర్ భరత్ కుమార్,కేబి చంద్ర భాను,వి శ్రీకుమార్, విజయ్ శ్రీ,వంశీ ప్రియ, చరణ్,శరత్,సంధ్యారాణి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమ క్షేత్రంలో అంత్య పుష్కరాల శోభ

**కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాల వైభవం**

**నేటి నుంచి జూన్ 1 వరకు భక్తజన సంద్రం**

**కంచి పీఠాధిపతి చేతుల మీదుగా ప్రారంభం**

**30 లక్షల మంది భక్తులు రానున్నట్లు అంచనా**

**విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు**



**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మే 20:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతీ నది అంత్య పుష్కరాలకు సర్వం సిద్ధమైంది. నేటి నుంచి జూన్ 1 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కర మహోత్స వాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సంగమ క్షేత్రంలో ఆధ్యాత్మిక తరంగాల్లో భక్తులు పరవసించనున్నారు. 30 లక్షల మంది పుష్కర స్నానాలు ఆచరించే అవకాశం ఉన్న నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. అవాంఛనీయ ఘటనలు జరకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 30.63 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది.

**కంచి పీఠాధిపతి చేతుల మీదుగా ప్రారంభం**

పుష్కరాల ప్రారంభోత్స వం నేడు ఉదయం 5:43 గంటలకు ఘనంగా ప్రారంభం కానుంది. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి ముఖ్య అతిథిగా హాజరై, పుష్కర ఘాట్ వద్ద పవిత్ర స్నానాలు ఆచరించి ఈ పుష్కరాలను అధికారికంగా ప్రారంభిస్తారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మొదటి రోజు పుష్కర స్నానం చేయనున్నారు.

**ఏర్పాట్లపై అధికారుల పటిష్ట ప్రణాళిక**

ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆర్టీసీ ఆధ్వర్యంలో 3,360 ప్రత్యేక బస్సు లను (5,772 ట్రిప్పులు) నడుపుతున్నారు. మహిళా భక్తులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుంది. భక్తుల కోసం 250 ఎకరాల్లో భారీ పార్కింగ్, తాత్కాలిక బస్ స్టేషన్, టెంట్ సిటీలు మరియు నిరంతర విద్యుత్ సౌకర్యాలను కల్పించారు. అత్యవసర చికిత్స కోసం 10 వైద్య శిబిరాలు, 10 పడకల సామర్థంతో రెండు మెడికల్ క్యాంపులు, 30 మంది వైద్యులు మరియు 420 మంది వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.

**విధుల్లో 2,500 పోలీసులు**

భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సుమారు 2,500 మంది పోలీసు సిబ్బందిని విధుల్లో ఉంచారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, గతంలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేలా ప్రణాళికలు రూపొందించారు. భక్తుల సౌకర్యార్థం ఖివన్‌వేఖి ట్రాఫిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.

**నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు**

నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్వహణ కోసం 16 కీలక ప్రాంతాలలో 12 రోజుల పాటు రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణ చేపడుతున్నారు. మొత్తం 150 మంది విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు 447 మంది పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తించనున్నారు.

**వెల్లువిరియనున్న ఆధ్యాత్మిక శోభ**

అంత్య పుష్కరాల వేళా సరస్వతి ఘాట్ వద్ద 12 రోజుల పాటు ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వర్తించనున్నారు. ప్రతిరోజూ ఉదయం ప్రత్యేక హోమాలు, సాయంత్రం వేళల్లో ఘాట్ వద్ద హారతి, తెప్పోత్స వం మరి యు ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా ఏర్పాట్లు

**దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్**

**మహాదేవపూర్, మే 20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మే 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు 12 రోజుల పాటు అత్యంత పవిత్రమైన సరస్వతి అంత్య పుష్కరాలు వైభవంగా జరగనున్నా యని దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవిందహరిలతో కలిసి సరస్వతి ఘాట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న గోదావరి తీరం, మ్యూజియం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో జరిగే ఈ పుష్కర స్నానాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసిన ట్లు తెలిపారు. అంత్య పుష్కరాల మొదటి రోజైన నేడు గురువారం కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విచ్చేసి పవిత్ర పుష్కర స్నానాన్ని ఆచరించి ఈ వేడుకలను శాస్త్రోక్తంగా ప్రారంభిస్తారని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వసతి, తాగునీరు, ఘాట్ల వద్ద రక్షణ చర్యలతో పాటు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో భక్తులను అలరించేందుకు అద్భుతమైన, ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాల ను నిర్వహించనున్నారని తెలిపారు. సాయంత్రం కాశీ పండితులచే సరస్వతి నది హారతి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, పుష్కర స్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని పుణ్యఫలాన్ని పొందాలని ఆమె భక్తులకు పిలుపునిచ్చారు.

# నేటి నుంచే సరస్వతి అంత్య పుష్కరాలు

**భద్రతా ఏర్పాట్లపై అధికారులతో ఎస్పీ సంకీర్త్ సమీక్ష**

**1000 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు**

**ఘాట్‌లు, పార్కింగ్ స్థలాల్లో నిరంతర నిఘా**

**కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ**

**మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి...**

**మహదేవపూర్, మే 20, ప్రభాతవార్త**

నేటి నుండి ప్రారంభం కానున్న సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో పోలీస్ అధికారులకు బ్రీఫింగ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నిర్వహించారు.నేటి నుండి జూన్ 01 వరకు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బందోబస్తు ఏర్పాట్లపై విస్తృతంగా బ్రీఫింగ్ ఇచ్చారు. అనంతరం పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, ఘాట్‌ల వద్ద భద్రత, పార్కింగ్ ప్రాంతాలు, హెలిప్యాడ్ భద్రత, క్యూ లైన్ల నిర్వహణ, పరిశీలించడం జరిగింది.తప్పిపోయిన వారి




సహాయక కేంద్రాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్, సీసీఎస్ టీమ్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి సూచనలు పాటిస్తూ పుష్కరాలను సురక్షి తంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు.

## మేడారంలో నార్కోటిక్స్ తనిఖీలుస్నిఫర్ డాగ్స్‌తో సోదాలు

**నార్లపుర్ ఎస్సై అచ్చా కమాలకర్.**

తాడ్వాయి మేడారం ప్రభాతవార్త



తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం పోలీసులు నార్కోటిక్స్ తనిఖీలు చేపట్టారు. ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో కిరాణా షాపుల్లో సోదాలు జరిగాయి.నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టేందుకు స్నిఫర్ డాగ్స్‌ను రంగంలోకి దించారు. షాపులు, గోదాముల్లోని ప్రతి మూలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.యువత మత్తుకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనుమానిత సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. జిల్లా వ్యాప్తంగా నార్కోటిక్స్‌పై ఉక్కుపాదం మోపుతామని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే పేక్షించేది లేదు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, మే 20 ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని మహావీర్, శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ లు చేపట్టారు. గత రెండు రోజులుగా జిల్లావ్యాప్తంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో సైతం మిల్లులను సందర్శించి, తనిఖీలు చేపట్టడంతో మిల్లర్లు అవాక్కవుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రధానంగా ట్రక్ సీట్ల జాప్యం విషయాలపై తీవ్రంగా ఆరా తీస్తున్నారు . జాప్యాలపై మిల్లర్ల యాజమాన్యాలు, కొనుగోలు కేంద్రాల బాధ్యులపై తీవ్రంగా మండిపడడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కల్లాల్లోనే ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మిల్లర్ల బాట పట్టినట్లు తెలుస్తోంది. ట్రక్ సీట్లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వ్యవహారానికి స్వస్తి పలకాలని తీవ్ర స్వరంతో మండిపడడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే సహించబోమని , ఏ లాంటి వారిపై నైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. దోపిడీ వ్యవహారాలను మానుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇందుకోసం జిల్లా అధికారులు పర్యవేక్షణను ముమ్మరం చేయాలని ఆదేశించారు. మిల్లర్లలో హమాలీలను పెంచి దిగుమతులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ నియోజకవర్గ ఎమ్మెల్యే మిల్లర్ల వైపు కన్నెత్తి చూడకున్న , నియోజకవర్గ రైతులకు ఏ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర ఉష్ణోగ్రతలను లెక్కచేయకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ధాన్యం మిల్లర్లను సందర్శించి, రైతుల సమస్య పరిష్కారం కోసం నిత్యం తనిఖీలు చేపట్టడం పట్ల రైతన్నలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయన వెంట పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డి ఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, జిల్లా, మండల నాయకులు, మిల్లర్ల యజమానులు, రైతులు ఉన్నారు.

## పలిమెల మండలం కాగితాలకే పరిమితం

**పదేళ్లు దాటినా తీరని ప్రజల గోస**

**పనుల కోసం మహాదేవపూర్‌కు పరుగులు**

పలిమెల,మే 20,ప్రభాత వార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలిమెల మండలం ఏర్పడి పదేళ్లు దాటింది. కానీ ఇక్కడి ప్రజలకు, రైతులకు పాలనా సౌలభ్యం ఇప్పటికీ ఎండమావిగానే మిగిలింది. నామమాత్రంగా బోర్డులు వేసిన ఆఫీసులు మాత్రమే పలిమెలలో ఉన్నాయి. కీలకమైన మండల స్థాయి పనులన్నీ ఇప్పటికీ 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహాదేవపూర్ నుంచే నడుస్తున్నాయి.పలిమెలలో మండల ఆఫీస్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక రైతులు, సామాన్య ప్రజలు రెవెన్యూ పని, వ్యవసాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర మండల స్థాయి పనుల కోసం మహాదేవపూర్‌కు వెళ్లక తప్పడం లేదు. ప్రజలకు మేలు జరుగుతుందని మండలం ఇచ్చారు. పదేళ్లయినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలు ముక్కోటి దేవతలకు దండం పెట్టుకుని మహాదేవపూర్ ఆఫీసుల చుట్టూ తిరగాలా అని పేద ప్రజలు వాపోతున్నారు.పలిమెలలో కేవలం నేమ్ బోర్డులు పెట్టి చేతులు దులుపుకోవడం సరికాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలిమెలలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు.పూర్తిస్థాయి సిబ్బంది, అధికారులు ఇక్కడే ఉండి ప్రజలకు సేవలు అందించాలి. నిరుపేద ప్రజలు రవాణా ఖర్చులు భరించలేక, పనులు కాక మానసిక క్షోభకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు బలి కావాలా?అని ఆయన ప్రశ్నించారు.ఇకనైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి పలిమెల మండల కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో స్థానికంగానే నడపాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రైతులను, ప్రజలను ఏకం చేసి కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు.

## ఎలుకల మందు తిని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలం లోని ఎల్కుర్తి గ్రామం లో బత్తిని భాస్కర్ తండ్రి యాదగిరి 40 సం: కులము గౌడ,కూలి పని చేసుకుంటూ జీవిస్తుండేవాడు. ఇతడు మే 8 తారీకు రాత్రి 9 గం: సమయంలో అతని తండ్రి యాదగిరికి ఇంటి ప్రక్కన ఉన్న పొడి శెట్టి దేవేందర్ కు మధ్య బాట విషయంలో గొడవ జరగగా మృతుడు భాస్కర్ దేవేందర్ పై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ తీవ్ర గాయాల వల్ల దేవేందర్ చనిపోతాడో ఏమో అనే భయంతో అలా జరిగితే జైలుకు పోవాల్సి వస్తుంది అని భాస్కర్ 12 వ తారీకు రోజున సాయంత్రం నాలుగు గంటలకు వారి ఇంటిలో ఎవరికి తెలియకుండా ఎలుకల మందు పేస్టు తిన్నాడు. ఈ విషయం పై గాయపడిన దేవేందర్ భాస్కర్ పై ఫిర్యాదు చేయగా అతనిపై హత్యాయత్నం కేసు పోలీసు స్టేషన్లో నమోదు చేయబడింది. ఎలుకల మందు తిన్న విషయం 16 మే 26 రోజున తన తండ్రి యాదగిరి కి తెలుపగా వెంటనే తన తండ్రి వరంగల్ ఎంజీఎం తీసుకెళ్లి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ నిన్నటి రోజున భాస్కర్ మృతి చెందాడు. మృతుడి తండ్రి బత్తిని యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## నరకయాతన పడుతున్న రైతుల సమస్యలు తీర్చాలి

మల్యాల /ప్రభాతవార్త

ప్రభుత్వ నిరక్ష ్య వైఖరి ప్రణాళిక లోపం కారణంగా కొనుగోలు సకాలంలో చేపట్టకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నరకయాతన పడుతున్నారని , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బుధవారం మల్యాల మండల బిజెపి శ్రేణులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు, ముఖ్యంగా ధాన్యం తాలు తరుగు తోపాటు బి, కేటగిరి పేరుతో రైతులను మోసం చేస్తున్న వ్యవహారంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వర్షాలు సమీపిస్తున్నందున కేంద్రాల వద్ద కొనుగోలను వెంటనే చేపట్టి కొనుగోల లో మోసాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు, బిజెపి నాయకులు మల్లేశం ,వేణు, గౌతం ,పరమేష్ , రమేష్, రాజు, గంగారాం, మల్లేశం తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు,

## వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే కష్టాలు

**రోగుల పాలిట శాపంగా మారిన నిర్లక్ష్యం**

వర్ధన్నపేట/మే 20 ప్రభాత వార్త:



ప్రభుత్వ ఆసుపత్రులు సామాన్య ప్రజలకు కొండంత అండగా ఉండాలి. కానీ, వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే, ప్రజలకు వైద్యం అందే పరిస్థితి లేదని స్పష్టమవుతోంది. గత మూడు వారాలుగా ఇక్కడ ఎక్స్‌రే మిషన్ మొరాయించడంతో, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరీక్షల కోసం వచ్చిన రోగులు మిషన్ పనిచేయకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.

**ఎంజీఎంకు పంపడమే పనిగా పెట్టుకున్న వైద్యులు**

ఆసుపత్రిలో ఎముకల విభాగం, ప్రమాదాల కేసులకు సంబంధించి ఎక్స్ రే అత్యంత కీలకం. అయితే, మిషన్ పనిచేయకపోవడంతో వైద్యులు రోగులను పరీక్షి ంచడానికి బదులుగా, ఎంజీఎంకు వెళ్లండి అంటూ ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అత్యవసర పరిస్థితి ల్లో రోగులు ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లను ఆశ్రయించి, అప్పుల పాలవుతున్నారు.

**కలెక్టర్ , స్థానిక ఎమ్మెల్యే పర్యటన... ఫలితం సున్నా**

సుమారు నెల రోజుల క్రితం జిల్లా కలెక్టర్ సత్య శారదా,స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు స్వయంగా ఈ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులకు హెచ్చరించిన ఎలాంటి సమస్యలు పరిష్కారం కాకపోవడం విడ్డురం.జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చెయ్యడంతో అప్పుడు ప్రజలకు ఎన్నో హామీలు, ఆశలు చిగురించాయి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారకపోవడం వారి పర్యటన పట్ల ప్రజల్లో తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది. ఉన్నతాధికారుల పర్యటనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయా? లేదా క్షేత్రస్థాయిలో ఉన్న అధికారుల నిరక్ష ్యమ్లా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

**పట్టించుకోని సూపరింటెండెంట్.. మోనంగా బాధ్యులెవరు?**

ఆసుపత్రి పర్యవేక్షణ బాధ్యత వహించాల్సిన సూపరింటెండెంట్ స్పందించకపోవడం దారుణం. ప్రజల ఆరోగ్యం విషయంలో మూడు వారాలుగా మిషన్ రిపేర్ చేయించలేకపోవడం అంటే వ్యవస్థలోని నిర్లక్ష్యానికి నిదర్శనం, ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరం. డాక్టర్ల మధ్య ఆధిపత్య పోరు అసౌకర్యాలు కారణమాప్రభుత్వ హాస్పిటల్ ల్లో ప్రజలకు వైద్యం అందించాల్సిన వైద్యులు ఒకరిపై ఒకరు పై చేయి సాధించాలి అనే దోరనిలో హాస్పిటల్ ల్లో రాజకీయాలు చేస్తుండడంతో వైద్యం మరుగున పడుతుండదా ఇప్పటికైనా ఆసుపత్రి స్థితిగతులు మారక పోతే వైద్యులపై నమ్మకం పోవడం ఖాయమంటున్నారు.

**నమ్మకం పోతోంది.. మేలుకోవాలి**

ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు ఉన్న నమ్మకం నానాటికి సన్నగిల్లుతోంది. ఒక చిన్న ఎక్స్‌రే మిషన్ రిపేరు చేయించలేకపోతే, మరి ఇతర మెరుగైన వైద్య సేవలు ఎలా అందుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు, కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే ఎక్స్‌రే మిషన్‌ను బాగు చేయించాలి. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి అధికారులపై చర్యలు తీసుకుంటేనే, ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై విశ్వాసం కలుగుతుంది.

## అనేపురంలో భూమి వివాదం రగడ

**ఇద్దరికి జైలు**

మరిపెడ, మే 20:(ప్రభాత వార్త);




మరిపెడ మండలంలోని అనేపురం గ్రామంలో భూమి తగాదా ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పరస్పరం దాడులు చోటుచేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.ఈ ఘటనకు సంబంధించి పిట్టల గణపయ్య (55), తండ్రి వీరయ్య, నివాసం అనేపురం గ్రామం మరియు గుడిసె నరసింహ (40), తండ్రి వెంకన్న, నివాసం ఎల్లంపేట్ గ్రామానికి చెందిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారిని బుధవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో జైలుకు తరలించినట్లు మరిపెడ ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు.గ్రామాల్లో భూమి వివాదాలు శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ, కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి

**మే 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును బుధవారం ఉదయం తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి ఆలయ చైర్మన్ డా బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి. నార్ల సుగుణ, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు పాలడుగుట ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, తొగరు క్రాంతి, సిరివోలు శ్రీధర్ రావు మూగా శ్రీనివాసరావు, ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగ ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



అనంతరం కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామివారు ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారిని ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, ఈ.ఓ తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. అనంతరం భక్తులకు స్వామివారు ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు

## యువతే భవిష్యత్‌కు దారిదీపం

**మే 20, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

యువతే భవిష్యత్‌కు దారిదీపమని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడల వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ – లీడ్ విత్ విజన్, ఇన్‌స్పైర్ ది ఫ్యూచర్" కార్యక్రమాన్ని హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రవి హాజరై మాట్లాడారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. యువత లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న యువజన కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్, పెయింటింగ్ పోటీలలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. యువజన సమస్యలు, సామాజిక అంశాలపై యూత్ పార్లమెంట్‌లో విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా,



పెయింటింగ్ పోటీల్లో సృజనాత్మకతను చాటారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతలు మండల పరశురాములు, గంగోజుల నరేష్, ఆకులపల్లి మధు హాజరై యువతకు ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు. లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి యువకుడు సమాజానికి ఆదర్శంగా నిలవగలడని వారు పేర్కొన్నారు. ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మల్లయ్య హాజరై ప్రభుత్వ ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కల్చర్ ప్రోగ్రామ్స్ అహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సమన్వయ కర్త గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ హనుమకొండ ఇంచార్జ్, డిఎస్ఏ కోచ్లు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ స్టాఫ్, మహిళలు, యువకులు, విద్యార్థులు, సిబ్బంది, యువజనులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గట్టికల్ సర్పంచ్ కి మాతృవియోగం

**రాయపర్తి ప్రభాతవార్త మే 20**

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండలం,గట్టికల్ గ్రామ సర్పంచ్ చేవ్వ హేమలత గారి తల్లిగారు, నెక్కొండ మండలం,అలంకార్ పేట గ్రామంలో మరణించగా వారి పార్ధివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన.రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి ,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ వర్ధణపేట ఏఎంసీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి, మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ ..పెండ్లి మహేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మండల ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్ ,మండల సీనియర్ నాయకులు ఊళ్ళేంగుల యాదగిరి,మాందాటి సుదర్శన్ రెడ్డి, ఎండి నయీమ్,ఎనగందుల మురళి,గట్టికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాంచార్ల లక్ష్మణ చారి, నరసింహుల రామూర్తి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రామాలయ చోరీ కేసుకు తెరదించిన ఆత్మకూరు పోలీసులు

**ఆత్మకూరు, ప్రభాత వార్త మే 20:**



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గుడెప్పాడు గ్రామంలోని శ్రీ రామాలయంలో జరిగిన చోరీ కేసును ఆత్మకూరు పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. చోరీకి గురైన రూ.2.43 లక్షల విలువైన 1080 గ్రాముల వెండి వస్తువులను పూర్తి స్థాయిలో స్వాధీనం చేసుకున్నారు. గర్భగుడి తాళాలు పగులగొట్టి వెండి శఠగోపాలు, వెండి పళ్లాలు, గిన్నె, గద, చెంచా తదితర వస్తువులను అపహరించినట్లు పోలీసులు తెలిపారు. వాహన తనిఖీల్లో అనుమానాస్పద కారును నిలిపి తనిఖీ చేయగా భీమవరానికి చెందిన కల్లకూరి కిరణ్ బాబు, అనంతపురం జిల్లా యాడికి గ్రామానికి చెందిన కడవకల్లు సందీప్ కుమార్ నేరాన్ని ఒప్పుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసు ఛేదనలో ఆత్మకూరు సీఐ సంతోష్ తో పాటు పోలీసులు శ్రీనివాస్, తిరుపతి, కటకం శ్రీను కీలక పాత్ర పోషించగా, వారి సేవలను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం

– రూ.5 లక్షల ఆస్తి దగ్ధం



**ఆత్మకూరు ప్రభాత వార్త మే 20**

మండల కేంద్రంలో గురువారం సాయంత్రం సుమారు 3:30 గంటల సమయంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని దాదాపు రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుడు తోగరు విజయ్ (20) నివాసంలో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న మంచాలు, గృహోపకరణాలు, పీఓపీ సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. అదే సమయంలో విజయ్ నిర్వహిస్తున్న ఆటోమొబైల్ షాప్‌లో నిల్వ ఉంచిన ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రి కూడా అగ్నికి ఆహుతైంది. షాప్‌లోనే సుమారు రూ.4 లక్షల విలువైన వస్తువులు కాలిపోయినట్లు సమాచారం

## టేకులగూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**కాజిపేట్ మండల్ మే20(ప్రభాతవార్త)**

వ్యవసాయ కళాశాల,వరంగల్ వారు ఖాజీపేట వ్యవసాయ శాఖ వారి సహకారంతో రానున్న వానాకాలం సాగుకై మెరుగైన సాగు పద్ధతులపై అవగాహ నకల్పించేందుకురైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"అను కార్యక్రమాన్ని టేకులగూడెం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా.ఎస్.శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించమని చెబుతూ



పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్నలని వివరించారు పొలంలో గుంతలు చేసి పంట వ్యర్థాలను గుంత లో వేసి ఎరువు తయారు చేసుకొని దాన్ని పొలంలో జల్లుకోవాలని చెప్పారు.నేలల్లోనీ సారం పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు వాడకం ద్వారా చేయవచ్చని అవగాహన,కల్పించారు.రైతాంగాన్ని ప్రధాన పంట వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలతో పంట మార్పిడి చేయవలసిందిగా కోరారు.అలాగే ఖాజీపేట మండల వ్యవసాయ అధికారి,సంతోష్ మాట్లాడుతూ వ్యవసాయ రసాయనాల వాడకం తగ్గించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఆర్గానిక్ ఫార్మింగ్ యొక్క ప్రాముఖ్య తను వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల మృతిక శాస్త్ర సహఉపాధ్యాయులు డా.సీ.హెచ్.రవళి మాట్లాడుతూ ప్రతీ రైతు కచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ స్వప్న నరేందర్ రెడ్డి,పిఏసిఎస్ ఖాజీపేట దర్గా డైరెక్టర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్వాతి, సుత్రుష్ణ మరియు టేకులగూడెం గ్రామానికి చెందిన పలు గ్రామ రైతులు పాల్గొన్నారు

## దామెరలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రూ.2 లక్షల విలువైన నల్లపూసల గొలుసు అపహరణ..

సంఘటన స్థలాన్ని పరిశీంచిన

**దామెర, మే 20, ప్రభాత వార్త**

దామెర మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం, హింగే రవీందర్ తండ్రి లేట్ రామారావుకు చెందిన ఇంటికి తాళం వేసి ఉండగా గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.ఇంట్లో ఉన్న సుమారు రూ.2 లక్షల విలువైన నల్లపూసల గొలుసును అపహరించినట్లు సమాచారం. చోరీ అనంతరం ఆధారాలు దొరకకుండా ఉండేందుకు ఇంటికి అమర్చిన సీసీ కెమెరా వైర్లను కూడా కట్ చేసి దుండగులు పరారైనట్లు తెలిసింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఆధారాలు మరియు ఇతర క్లూల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

## ముమ్మరంగా టి యూ డబ్ల్యూ జే ( ఐజేయూ ) సభ్యత్వ నమోదు

**నిడమనూరు ప్రభాత వార్త మే 20**

నిడమనూరులో టియూ డబ్ల్యూ జే ( ఐజేయూ ) నమోదు కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు బుధవారం మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన, ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు, వంటి సౌకర్యాల కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని వారు అన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్, యాదాద్రి, భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టకు నూతన అక్రిడేషన్ల విషయంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) నల్లగొండ జిల్లా శాఖ కోరిక మేరకు ఈ రెండు సెంటర్లలో నూతన అక్రిడేషన్లను తగు జీ కే. శ్రీనివాస్ రెడ్డి స్థానిక పాత్రికేయులకు, జిల్లా శాఖకు హామీ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సూరయ్య,(వార్త) కున్ రెడ్డి బాల కోటిరెడ్డి(తొలి సాక్షి) ఉమ్మడి వెంకట్ రెడ్డి ( ప్రజా జ్యోతి ) నరహరి(సాక్షి ) జువ్వి రాజు( మన తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట సీఐ కి శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**కాజిపేట్ మండల్ మే20(ప్రభాతవార్త)**



కాజీపేట పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా నూతన బాధ్యతలు,స్వీకరించిన,జె.శ్యాంసుందర్ కి కాజిపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ,కార్పొరేటర్,సుంచు.చంద్రయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గుర్రపు. కోటేశ్వర్,బోయిని.కుమార్ యాదవ్ 47 డివిజన్ కాంటెస్ట్ కార్పరేటర్,సందెల.విజయ్ కుమార్ రాడప కకిషన్,గంగుల.రాజి రెడ్డి, . రాజానంద్,చింటూ.అక్షయ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చిన్నారికి తీవ్రంగా గాయాలు

**కాజిపేట్ మండల్ మే20(ప్రభాతవార్త)**



48వ డివిజన్ దర్గా కాజిపేట్ నేతాజీనగర్ లో కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి అబ్దుల్ సాహిర్ అనే బాలుడు ఆడుకుంటుండగా.. వీధి కుక్కలు ఒక్కసారిగా దాడికి యత్నించాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..దర్గా ఖాజీపేట నేతాజీ నగర్ కు చెందిన అబ్దుల్ సత్తార్ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ భార్య ముగ్గురు పిల్లలను కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.అబ్దుల్ సత్తార్ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ సాహిర్(5),ఉదయం లేచి ఇంటి ముందు ఆరు బయటకు వచ్చాడు.ఓ కుక్క దాడి చేయడంతో ముఖం, చేతిపై గాయాలయ్యాయి. ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు.వీధి కుక్కలను ఎనిమల్ కేర్కు తరలించి తగిన చర్యలు చేపడతామని పుర అధికారుల మాటలు నీటి మూటలుగానే,మిగిలిపోయాయని,కుక్కల నివారణకు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## సంఘం బలోపేతమే లక్ష్యంవృత్తి నైపుణ్యం కోసం శిక్షణ తరగతులు

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఈసీ సమావేశంలో తీర్మానం**

**మే 20, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్:**

జిల్లాలో జర్నలిస్టులకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తిపరమైన శిక్షణ అందించేందుకు మీడియా అకాడమీ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఈసీ సమావేశం తీర్మానించింది. బుధవారం బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి అధ్యక్షతన జరిగిన తొలి ఈసీ సమావేశంలో సంఘం బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీల అంశంపై అధికారులతో చర్చించి ఉత్తర్వులు వచ్చేలా కృషి చేస్తామన్నారూ. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. ప్రధాన కార్యదర్శి ఊటుకూరు సాయిరాం మాట్లాడుతూ సంఘ నియమ నిబంధనలు ప్రతి సభ్యుడు పాటించాలని, వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అర్హులైన ప్రతి సభ్యుడికి సంఘం పరంగా సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కోశాధికారి పొడిచెట్టి విష్ణువర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర , జాతీయ నాయకులు వల్లాల వెంకటరమణ, కంకణాల సంతోష్, పీవీ మదన్మోహన్, గడ్డం రాజిరెడ్డి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామచందర్, దుర్గాప్రసాద్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిన్నా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## పరకాలలో ఆధ్యాత్మిక సందడి

**జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామికి భక్తుల ఘనస్వాగతం పూర్ణకుంభం, మంగళహారతులతో స్వాగతం.. బైక్ ర్యాలీతో ఘన వీడ్కోలు**

**పరకాల, మే 20 (ప్రభాత వార్త**

)కంచి కామకోటి పీఠాధీశ్వరులు శ్రీ శ్రీజగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి కాళేశ్వర క్షేత్రంలో అంత్య పుష్కరాలు ప్రారంభించుటకు వెళ్తున్న సందర్భంగా పరకాల పట్టణం భక్తి పారవశ్యంతో మార్మోగింది. స్వామి రాకతో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. పట్టణంలోని ప్రముఖశైవక్షేత్రం శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థాన పండితులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ పూర్ణకుంభంతో స్వామికి ఘన స్వాగతం పలికారు. కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులు పట్టి, పూలతో స్వాగతం చెబుతూ ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నారు. భక్తులు "జయ జయ శంకర.. హర హర శంకర" నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు.స్వామి భక్తులకు ఆశీర్వచనం అందించగా, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు




అందరూ స్వామి ఆశీస్సులు పొందారు. స్వామి దర్శనం లభించడం అదృష్టంగా భావించిన భక్తులు భక్తి శ్రద్ధలతో నమస్కరించారు.అనంతరం నూతన ప్రభుత్వ ఆస్పత్రి నుంచి చలివాగు వరకు భక్తులు భారీ బైక్ ర్యాలీతో శోభాయాత్ర నిర్వహించారు. భజనలు, మంగళ వాయిద్యాలు, హారతుల మధ్య స్వామిని ఘనంగా సాగనంపారు. కార్యక్రమంలో పట్టణ భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని చాటుకున్నారు

# గుప్పుమంటున్న గంజాయ్

(

!పరకాలలో
గుట్టుచప్పుడు కాకుండా
విక్రయాలు
ఆర్టీసీ బస్సు డిపో సమీపంలోని ఓ పాన్‌షాప్
లో విక్రయం
మత్తులో తూగుతున్న యువత
ఆందోళనలో తల్లిదండ్రులు

**పరకాల**

**ప్రభాత వార్త )**

మత్తు మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. జీవిత లక్ష్యాలవైపు అడుగులు వేయాల్సిన యువత అర్ధరాత్రుల్లో మత్తులో జోగుతోంది. పరకాల పరిసరాల్లో పట్టణ సంస్కృతి వేగంగా వ్యాప్తిస్తోంది. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వాసన గుప్పుమంటోంది. ఇపుడప్పుడే సమాజంలోకి అడుగుపెడుతున్న యువత మత్తు పదార్థాల బారిన పడుతున్నారు. గంజాయికి అలవాటుపడి
వ ు త ు ు ల ో





జోగిరిల్లుతున్నవారు

కొందరైతే, గంజాయిని అక్రమంగా తరలిస్తూ అడ ్దారి సంపాద నకు అలవాడు పడుతున్నవారు మరికొందరు. జల్సాలకు అలవాటు పడిన యువత గంజాయి వంటి అక్రమవ్యాపారాలతో ఈజీ మనీకోసం తప్పటడుగులు వేస్తున్నారు. కొద్ది సంవత్సరాలుగా పరకాల కేంద్రంగా గంజాయి అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. చీకటి పడిందంటే యువత గంజాయి మత్తులో జోగుతూ తెల్లవార్లు రోడ్డుపైనే గడిపేస్తున్నారు. పరకాల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా గంజాయ్ విక్రయాలు సాగిస్తున్నారు. కొంతమంది దళారులతో సంబంధాలు ఏర్పర్చుకుని గుట్టుచప్పుడు కాకుండా గంజాయ్‌ని సరఫరా చేస్తున్నారు. ఐదు గ్రాముల ప్యాకెట్ రూ.500నుంచి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు. గంజాయ్‌కి అలవాటుపడిన యువకులు, విద్యార్థుల ప్రవర్తనలో మార్పురావడాన్ని గమనించిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లల వద్ద గంజాయ్ ప్యాకెట్లను గుర్తించి మందలించినా మార్పురాకపోవడం, మానసిక పరిస్థితి పూర్తిగా దెబ్బతినడంతో మత్తుకోసం ఏం చేసుకుంటారో అని నిరంతరం కంటి మీద కునుకు లేకుండా వారిని పర్యవేక్షిస్తున్నారు. పట్టణానికి చెందిన కొంత మంది యువకులు స్థానిక దామెర చెరువు, ప్రభుత్వ జూనియర్ కళాశాలమైదానం , ఆర్టీసీ బస్టాండ్ ఏరియాల్లో గంజాయ్ సేవిస్తున్నట్లు సమాచారం.అలాగే ఆర్టీసీ బస్సు డిపో సమీపంలో ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన పాన్‌షాప్ లో గంజాయికి అలవాటుపడిన వారికి మాత్రమే విక్రయిస్తున్నట్లు తెలిసింది.

## కామ్రేడ్ జనార్ధన్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

**నాగారం ప్రభాత వార్త.**

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జలగం జనార్ధన్ (జెన్నుసార్) 5వ వర్ధంతి సందర్భంగా నక్సలిజం- దాని ప్రాధాన్యత అనే అంశంపై సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల-25న నిర్వహించే స్మారక ఉపన్యాసభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ జెన్నుసార్ విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలను, హేతువాదాన్ని అలవర్చుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని అన్నారు. పోలీస్ అక్రమ కేసులను, జైలు నిర్బంధాలను ఎదుర్కొని తన చివరి శ్వాస వదిలే వరకు ఈ వ్యవస్థ మారాలని పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. కామ్రేడ్ జన్నుసార్ జీవితం ప్రజలందరికి ఆదర్శమని, ఆయన అందించిన పోరాట స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. నేడు మోడీ ప్రభుత్వం నక్సలైట్లను నిర్మూలించాలని తహతహలాడుతుందని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర వ్యతిరేకమైందని, భిన్న రాజకీయాలు కలిగినటువంటి విప్లవకారులను అంతమొందించాలని చూడటం చట్ట విరుద్ధమన్నారు. కాత కొమురయ్య. బాషబోయిన రమేష్. ఆవుల లింగయ్య, మర్రిపెల్లి సోమయ్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.